
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 29, మే 2024 16 పేజీలు

# ఓట్ల లెక్క పక్కాగా ఉండాలి

- కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



16వ పేజీలో...



2 లో..

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్

# విజయం ఖాయం

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు

రాష్ట్ర చరిత్రలో కేసీఆర్ పాత్రను చెరపలేరు : వద్దిరాజు

ఖమ్మం బీఆర్ఎస్ కార్యాలయంలో ప్రెస్‌మీట్

8వ పేజీలో...



# గుట్కా విక్రయాలపై నిషేధం

తెలంగాణ సర్కార్ ఆదేశం

1.5లక్షల పాన్ దుకాణ యజమానుల ఆమోదం

దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాల్లోనూ కఠిన ఆంక్షలు

ఉత్తర్ ప్రదేశ్‌లో మాత్రం అమ్మకాలు



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయం

రాష్ట్ర చరిత్రలో కేసీఆర్ పాత్రను చెరపలేరు

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు

ఖమ్మం బీఆర్ఎస్ కార్యాలయంలో ప్రెస్‌మీట్




**ఖమ్మంబ్యూరో, మే 28, ప్రభాతవార్త:** వరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి విజయంఖాయమని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ అన్నారు. మంగళవారం జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కక్షతో బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొనసాగించిన అభివృద్ధి చిహ్నాలను మార్చేందుకు కాంగ్రెస్ తహతహలాడుతుందని, ప్రజల గుండెల్లో కేసీఆర్ సుస్థిరమైన స్థానాన్ని ఎవరూ చెరపలేరన్నారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్‌రెడ్డి పాత్ర ఏమిటి...? తెలంగాణ ఉద్యమకారులపై తుపాకి ఎక్కుపెట్టిన రైఫిల్‌రెడ్డి చరిత్ర తెలంగాణ బిడ్డలకు తెలియదా..? అని ప్రశ్నించారు. తెలంగాణ చరిత్ర నుండి కాకతీయులను, నిజాం నవాబులు చేసిన అభివృద్ధిని ఎవరూ చెరపలేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గొలుసుకట్టు చెరువులను అనుభవించామంటే కాకతీయులకు గొప్పతనం కాదా అని ప్రశ్నించారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలతో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపును ఘనంగా నిర్వహించబోతున్నామన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు బెల్లం వేణు, ఉప్పల వెంకటరమణ, తాళ్లూరి జీవన్, తాజుద్దీన్, బిచ్చల తిరుమలరావు, కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం పాల్గొన్నారు.

# ఆధార్ కార్డు కోసం వచ్చి అనంతలోకాలకు

జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- చెట్టును ఢీకొట్టిన కారు

- తల్లితో సహా ఇద్దరు పిల్లలు మృతి

- హర్యతండ వద్ద ఘటన

- మృతులు బావోజితండా వాసులుగా గుర్తింపు





**రఘునాథపాలెం, మే 28, ప్రభాతవార్త:** పిల్లల ఆధార్‌కార్డు మార్పించుకోవడం కోసం వచ్చి తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చిన్నారులతో సహా తల్లి మృతిచెందిన ఘటన ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల పరిధిలోని హర్యతండ వద్ద మంగళవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని బావోజితండాకు చెందిన ప్రవీణ్ హైదరాబాద్‌లో ఫిజియోథెరఫి డాక్టర్‌గా పనిచేస్తున్నాడు. కాగా పిల్లల ఆధార్‌కార్డు మార్చుకోవడం కోసం కుటుంబంతో సహా ఖమ్మం వచ్చారు. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో హర్యతండ వద్ద కుక్క అడ్డురావడంతో కారు ప్రమాదవశాత్తు చెట్టును ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న బోడ కుమారి(26), కృతిక(2), కృతియానా(2) అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం తెలుసుకుని వెంటనే చుట్టు పక్కల ప్రజలు అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ఏసిపి ఎస్వి రమణమూర్తి హుటాహుటిన అక్కడికి చేరుకొని మృతి చెందిన మృతదేహాలను పరిశీలించారు. రాత్రి పొద్దుపోవడంతో రఘునాథపాలెం సిఐ తుమ్మల పల్లి శ్రీహరి అక్కడికి చేరుకొని ప్రమదాలకు గల కారణాలను తెలుసుకున్నారు. ఎస్సై పోగుల సురేష్ ఆధ్వర్యంలో హర్యతండ వద్ద మృతి చెందిన మృతదేహాలను గుర్తించడానికి బావోజితండ కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఎన్టీఆర్

**నడిగూడెం,మే 28 ప్రభాతవార్త**

మాజి ముఖ్యమంత్రి తెలుగదేశం వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 101 జయంతిని మండల కేంద్రమైన నడిగూడెం, కాగిత రామచంద్రాపురం గ్రామాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. నినాదాలు చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్టీఆర్ చేసిన కృషి ఎనలేనిదని మండల టిడిపి అధ్యక్షులు దొంతగాని శ్రీనివాస్ అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజల్లో రాజకీయ చైతన్యం తెచ్చిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఆయన ఆశయాలను సాధించాలని కోరారు. ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి గుండు నాగేశ్వరరావు, నాయకులు వల్లపు నాగేశ్వరరావు, జహీర్, వీరన్న, పిచ్చయ్య,రఫీ, నర్సయ్య, వీరబాబు, సాయి, అంతిరెడ్డి, వెంకట్రామరెడ్డి, వెంకట నర్సింహారెడ్డి, లక్ష్మినర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో జీలుగు విత్తనాలు

**చిలుకూరు, మే 28 ప్రభాతవార్త :**



మండలకేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారి శ్రీదర్ మంగళవారం తెలిపారు. మండలానికి 180 జీలుగు విత్తనాల బస్తాలు సబ్సిడి పై రైతులకుఅందజేయడానికి సిద్దంగా ఉన్నాయన్నారు. విత్తన నమునాలు సేకరించి విత్తనాలు పరిక్ష కోసం మిర్యాలగూడ విత్తనాల పరిక్షా కేంద్రాగానే రైతులకు అందించడం జరుగుతుదని తెలిపారు. జీలుగు 30 కేజీల బ్యాగు సబ్సిడి పోను 1116 రూపాయలు చెల్లిచాల్సి ఉంటుందన్నారు.

# కాల్వ నిర్మాణంలో జాప్యంతో ఇక్కట్లు

**నడిగూడెం, మే28 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన నడిగూడెం శ్రీ కోదండరామస్వామి దేవాలయానికి వెళ్లే మార్గంలో రహదారిపై మురుగు కాల్వ నిర్మాణానికి తవ్వారు. పనులు ప్రారంభించేందుకు తవ్వి పదిరోజులుగా నిర్మాణపు పనులు చేపట్టక పోవడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. నిత్యం ఎంతోమంది సదరు రహదారి గుండా వెళ్లి వస్తుంటారు. రోడ్డుకు అడ్డుగా కాల్వ తవ్వటంతో పదిరోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. మురుగు నీరు నిల్వ ఉంటుందనే ఉద్దేశంతో కాల్వ నిర్మాణానికి పనులు ప్రారంభించి వదిలివేయటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పటం లేదు. వెంటనే అధికారులు స్పందించి కాల్వ నిర్మాణం పనులను పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఋతు చక్రంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

-డాక్టర్ లక్ష్మీ ప్రసన్న



**అనంతగిరి ప్రభాతవార్త:** రుతుస్రావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, త్రిపురవరం పరిధిలో ఉన్న మహిళలకు అవ గాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లా డుతూ.. రుతుస్రావంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచిం చారు. కౌమార బాలికలకు ప్రత్యేక అవగాహన కల్పించాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరినాథ్, డాక్టర్ శ్రావణి, రత్నమేరి శైలజ, మహేష్, విజయ్ కుమార్, కృష్ణమూర్తి, శ్రీదేవి, విజయ, మంజుల, మహేశ్వరి, రమాదేవి, రమ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**నడిగూడెం, మే 28 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన నడిగూడెంలో మంగళవారం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను ఎస్ఐ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడాకారులు క్రీడల్లో రాణించేందుకు, ప్రతిభను చాటేందుకు పోటీలలో పాల్గొనాలని కోరారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామ,మండల స్థాయిలో ఇటు వంటి పోటీలను నిర్వహిస్తే క్రీడాకారులలో ఉన్న దాగివున్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చున్నారు. అంబేద్కర్ యూత్ సభ్యులను ఆయన అభి నందించారు. క్రీడలు ఐకమత్యాన్ని స్నేహభావాన్ని పెంపొందిస్తా యన్నారు. కార్య క్రమంలో నాయకులు వెంపటి రామారావు, పసుపులేటి జనార్ధన్, పిఇటి నాగేశ్వరరావు, యూత్ సభ్యులు సతీష్, వంశీ పాల్గొన్నారు.

## యునెస్కో ఫీస్ మెసెంజర్ అవార్డుకు ఎన్నికైన గోకా రామస్వామి

నర్సంపేట, మే 28, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణానికి చెందిన వన పర్యావరణ వేత్త గోక రామస్వామి ప్రతిష్టాత్మకమైన యునెస్కో ఫీస్ మెసెంజర్ అవార్డుకు ఎన్నిక అయ్యారు. యునెస్కో సిక్రెట్రీ జనరల్ యోగేష్ కుల శ్రేష్ఠ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా యునెస్కో కార్యక్రమాలలలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సేవలందించారు. జూన్ 7, 8, 9 తేదిలలో అస్సాం రాష్ట్రములోని డిబ్రుగర్‌లో జరిగే 18 బై అన్యూవల్ కాన్ఫరెన్స్ యునెస్కోలో గోకాకు ఫీస్ మెసెంజర్ అవార్డును ఆయనకు ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. జూన్ 5న యునైటెడ్ నేషన్ కాన్ఫరెన్స్ గౌహతిలో పాల్గొని జూన్ 7న డిబ్రుగర్‌లో పాల్గొననున్నట్లు గోకా రామస్వామి తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో దేశంలోని 40మంది యునెస్కో ప్రినిధులు పాల్గొంటారని తెలంగాణ నుండి ధర్మపురి రాజగోవింద్, గోకానాగేశ్వర్‌రావులకు కూడా ఆహ్వానం అందిందని ఆయన తెలిపారు. ఈ వార్డుకు ఎంపిక చేసిన జాతీయ కార్యవర్గానికి గోకా రామస్వామి కృతజ్ఞతలు తెలిపారు. యునెస్కూ ఫీస్ మెసెంజర్ అవార్డుకు ఎంపికైన గోకా రామస్వామికి నర్సంపేట స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, బెజ్జంకి ప్రభాకర్ బోయిన వెంకటస్వామిలు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గీకరణను వర్తింపజేయాలి

నర్సంపేట, మే 28, ప్రభాతవార్త



బీసీలకు సంబంధించిన విద్య ఉద్యోగాలలో ఏరకంగా అయితే ఏబీసీడీ వర్గీకరణ ప్రకారంగా నియామకాలు ఉంటాయో అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీసీ కులాలకు వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని జిల్లా మేదరి సంఘం ఉపాధ్యక్షుడు శేర్ల శ్రీనివాస్ అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 130 కులాలు వాటిలో 5, 6 కులాలు మాత్రమే రిజర్వేషన్లు పొందుతున్నారు. అట్టడుగు వర్గాలు అయినటువంటి సంచార కులాలు, వృత్తి కులలాతో పాటు వందకు పైగా ఉన్న వెనుకబడిన కులాలు కనీసం వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి పొందలేని పరిస్థితి నెలకొందని క్రింది స్థాయి బీసీ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎబీసీడీ వర్గీకరణపైన నిర్ణయం తీసుకున్నాకే ఎన్నికలకు వెళ్లే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీలలోని బలహీన కులాలకు ఏకంచేసి ఎన్నిల్లో ఏబీసీడీ వర్గీకరణ సాధించేవరకు ఉద్యమిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని మాస్టర్‌మైండ్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, మే 28, ప్రభాతవార్త



ప్రభుత్వ నిబంధనలు పాటించని మాస్టర్‌మైండ్ పాటశాలపై చర్యలు తీసుకోవాలని ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ నియమాలు పాటించకుండా (మాంటిస్సోరి పాఠశాలకు) పర్మిషన్ ఉటే మాస్టర్ మైండ్ పాఠశాల పేరుతో నర్సంపేట పట్టణంలోని, వివిధ గ్రామాలలో ఫ్లెక్సీలు, బ్యానర్ ఏర్పాటు చేసుకొని ప్రచారం నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. కావున విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ నియమాలు పాటించని మాస్టర్‌మైండ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫన జిల్లా అధ్యక్షుడు చింతం సిద్దు, ప్రశాంత్, వినయ్, శ్రీకాంత్, ప్రమోద్, రఘు, వినీత్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి



కల్లూరు, మే 28, ప్రభాతవార్త

రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి, లాభాలు పొందాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయలక్ష్మి రైతులను కోరారు. కల్లూరు మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామంలో రైతు వేదికలో ఆమె దృశ్య శ్రవణ సాగు భూమిపై సమీక్షా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆమె రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీలుగుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ నరసింహారావు, ఏఓ రూప, ఎఈఓలు, రైతులు పాల్గొన్నారు.

## కిష్టారం ఓసీని సందర్శించిన డైరెక్టర్ పర్యావరణశాఖ ఢిల్లీ



సత్తుపల్లి, మే 28, ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలంలోని కిష్టారం ఉపరితలగనిలో పర్యావరణ పరిరక్షణ పట్ల అధికారులు తీసుకుంటున్నటువంటి తీరును

డైరెక్టర్ మినిస్టరీ ఆఫ్ ఇన్విరాల్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమెట్ చేంజ్ గౌర్మెంట్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ కత్తుల తరుణ్ మంగళవారం సందర్శించారు. కొత్తగూడెం సింగరేణి ఏరియా పరిధిలోని కిష్టారంఓసీలో ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ కండీషన్స్ ఎలా అమలు చేస్తున్నారో పరిశీలించి సంబంధిత అధికారులతో డైరెక్టర్ కత్తుల తరుణ్ చర్చించారు. అనంతరం పర్యారవణ పరిరక్షణకు సంబంధించిన వాటిపై అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. ఓపెన్ కాస్టులో అమలు చేస్తున్న ఎన్విరాల్మెంట్ రికార్డులను పరిశీలించి తరుణ్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు, ఎన్విరాన్మెంట్ జిఎం జెవిఎల్. గణపతి, కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు, కొత్తగూడెం ఎన్మిరాన్మెంట్ మేనేజర్ సత్యనారాయణ, కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ డిపార్ట్‌మెంట్ నుండి రవి కిరణ్, సిహెచ్ సత్యనారాయణ, ప్రాజెక్టు మేనేజర్ బుడగం రామకృష్ణ, ప్రాజెక్టు ఇంజనీర్ రమణారావు, కిష్టారం ఓసీ ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ జె. సురేష్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## నర్సరీల్లో సమస్యలపై దృష్టిపెట్టాలి



చెన్నారావుపేట, మే 28, ప్రభాతవార్త

గ్రామాల్లోని నర్సరీ కేంద్రాల నిర్వాహణపై గ్రామపంచాయతీలు ప్రత్యేక దృష్టి పెట్టాలని డిపివో కల్పన అన్నారు. చెన్నారావుపేట గ్రామాన్ని మంగళవారం సందర్శించారు. గ్రామపంచాయతీలోని రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. గ్రామంలో ఏమేరకు అభివృద్ధి పనులు జరిగాయో తెలుసుకున్నారు. అనంతరం నర్సరీ కేంద్రం డంపింగ్ యార్డు స్థలాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డిపీవో మాట్లాడుతూ వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున రోజు వారిగా మొక్కలకు నీటిని అందించి కాపాడుకోవాలన్నారు. వర్షాకాలం హరితహారం నాటికి మొక్కలను సిద్ధం చేయాలన్నారు. అలాగే డంపింగ్ యార్డుల నిర్వాహణ సైతం క్రమం తప్పకుండా చూడాలన్నారు. తడిపొడి చెత్తా వేరు చేయడం ఎంతో మంచిదన్నారు. ఇదే కాకుండా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య నిర్వాహణ మంచినీటి సరఫరా పూర్తి స్థాయిలోజరిగేలా చూడాలన్నారు.

# నేరాలు-దారుణాలు

## కోడి పందెం స్థావరంపై పోలీసుల దాడులు

పెనుబల్లి, మే 28, ప్రభాతవార్త

మండల పరిధిలోని కర్రాలపాడు గ్రామ శివారుగల మామిడి తోటలో నిర్వహిస్తున్న కోడి పందెం స్థావరంపై వియం. బంజర్ పోలీస్‌లు దాడి చేశారు. ఈ దాడిలో రెండు కోడి పుంజులు, మూడు బైక్‌లు, రూ. 4500ల నగదు, రెండు కోడి కత్తులు స్వాధీనం చేసుకోవడంతో పాటు, ఏడుగురు పందెం రాయుళ్ళని అరెస్టు చేసినట్లు వియం. బంజర్ పోలీస్‌లు తెలిపారు.

## జులై 2 నుండి కొత్త చట్టాలు అమలు

### జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు తల్లాడ ఎస్సై ఎంపిక

తల్లాడ, మే 28, ప్రభాతవార్త



న్యాయ వ్యవస్థ సంస్కరణలో భాగంగా ఈ జులై నెల 2 నుండి కొత్త చట్టాల అమలుకు శ్రీకారం చుట్టగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ సిబ్బందికి శిక్షణనివ్వడం కోసం తల్లాడ ఎస్సై బి. కొండలరావు ఎంపికయ్యారు. దాదాపు నెల రోజుల పాటు ఎస్సై జిల్లా పోలీస్ శిక్షణా కార్యాయలంలో ఉపాధ్యాయ అవతారం ఎత్తనున్నారు. మొదటి విడతలో కంప్యూటర్ ఆపరేటర్లకు, ఎఎస్సైలకు, పలువురు పోలీస్ అధికారులకు శిక్షణనువ్వనుండగా రెండో దశలో కోర్టు కానిస్టేబుళ్లు, రైటర్లకు శిక్షణనివ్వనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఎస్సై ఇటీవల ఐదు రోజుల పాటు తెలంగాణ పోలీస్ అకాడమిలో ఖమ్మం జిల్లా నుండి ఐపిఎస్ అధికారుల ద్వారా శిక్షణ తీసుకున్నారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాల స్థానంలో భారతదేశానికి అనుకూలంగా రూపొందించిన చట్టాలను అమలుచేయడం కోసం పార్లమెంట్ కూడా ఆమోదించడంతో ప్రతి కేసుకు సంబంధించి సెక్షన్లు మారనున్నాయి. జిల్లా కేంద్రంలో ఉన్న శిక్షణా కార్యాలయంలో ఎస్సై శిక్షణ ఇవ్వడం కోసం ఎంపిక కావడం పట్ల తల్లాడ పోలీస్ స్టేషన్ ప్రతిష్ఠ పెరిగిందనడంలో సందేహం లేదు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో పోలీస్‌ల ప్రతిష్ఠ కొంత మేరకు దిగజారిన నేపథ్యంలో కొత్త చట్టాల అమలుద్వారా పోలీస్‌ల ఆత్మస్థైర్యం పెరగనుందో లేదో వేచి చూడాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం -మరొకరికి తీవ్ర గాయాలు

తల్లాడ, మే 28, ప్రభాతవార్త





తల్లాడ - దేవరపల్లి రాష్ట్రీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న సంఘనటలో ఎమ్మెల్సీ ఓటు వేయడం కోసం వచ్చిన ఓ విద్యార్థి దుర్మరణం చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. గోపాలపేటకు చెందిన పొన్నెబోయిన నరసింహారావు (23) సోమవారం రాత్రి తన బంధువుల ఊరు అయిన నారయ్య బంజర్‌కు వెళ్ళి మంగళవారం ఉదయం గోపాలపేటకు వెళ్ళాడు. బంధువుల ఇంట్లో సెల్ ఛార్జర్ మరచిపోవడంతో బిల్లుపాడు మీదుగా నారయ్య బంజర్ వెళ్తుండగా రామచంద్రాపురంకు చెందిన నునావత్ నరసింహారావు వాహనం ఆపి ప్రధాన రోడ్డుకు వెళుతుండగా కారు ఢీకొనడంతో పొన్నెబోయిన నరసింహారావు అక్కడికక్కడే మృతిచెందాడు. వెనుక ఉన్న నరసింహరావుకు తీవ్ర గాయాలు కాగా ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. మృతుడు నరసింహారావు హైద్రాబాద్‌లో ఉద్యోగాల వేటలో భాగంగా కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకుంటూ సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు వేయడం కోసం రోడ్డు ప్రమాదంలో మృత్యువాతకు గురి కావడంతో తల్లిదండ్రుల రోధనలతో ప్రమాదం జరిగిన ప్రదేశం విషాదకరంగా మారింది. ఈ మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ సందీప్ మల్వాడిపై పోలీస్‌లు కేసు నమోదు చేశారు.






# జూన్ 5 నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మంగళవారం పాల్వంచ, బూర్గంపహాడ్ మండలంలో గల కుట్టు కేంద్రాలను, అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తనిఖీ చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ నందు ఏకరూప దుస్తుల తయారీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి నిర్దేశించిన ఏకరూప దుస్తులు, ఇప్పటివరకు పూర్తి అయిన ఏకరూప దుస్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. పాల్వంచ మండలం సీతారంపురం ఆవాస కేంద్రం నందు ఏర్పాటు చేసి ఏకరూప దుస్తుల కేంద్రంను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఏకరూప దుస్తులు పూర్తి అయినవి ఇంకా ఎన్నిక కావలసి ఉన్నవి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జూన్ 5 నాటికి తయారీ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సీతానగరం ప్రజలు తాగునీటి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వీడియో పాల్వంచ, ఏఈ మిషన్ భగీరథ సమస్య గురించి అడిగి



తెలుసుకుని సత్వరమే పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. అనంతరం బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యుత్ తీకరణ పనులు ఎందుకు చేపట్టలేదని అధికారులను అడుగగా తమకు అందిన నివేదిక అందు విద్యుదీకరణ పనులు లేనందున చేపట్టలేదని అధికారులు తెలిపారు. అనేకమార్లు టెలికాన్ఫరెన్స్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ విద్యుదీకరణ పనులు నివేదిక నందు చేర్చకపోవడం పట్ల ఎంపీడీవో, ఎంఈఓ, మండల అసిస్టెంట్ ఇంజనీర్ దీనికి సంబంధించి వివరణ రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో నిర్వహిస్తున్నకుట్టు కేంద్రం తనిఖీ చేశారు. కేవలం 15 శాతం మాత్రమే కుట్టు పని పూర్తి అయిందని అసహనం వ్యక్తం చేశారు. దుస్తుల తయారీ వేగవంతం చేయాలని, దానికి అనుగుణంగా టైలర్‌లను పెంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ విద్యాచందన, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పాల్వంచ మున్సిపల్ కమీషనర్ స్వామి, తహసిల్దార్ వివేక్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా స్థావరం ధ్వంసం

**-సుజ్ఞానపురం గ్రామ శివారులో పోలీసుల దాడులు..**

**-నాటు సారా తయారీ అమ్మకం దారులపై కఠిన చర్యలు పోలీసుల హెచ్చరిక..**

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు అటవీ ప్రాంతమైన సుజ్ఞానపురం గ్రామ సమీపంలో నాటు ఆరా స్థావరంపై దుమ్ముగూడెం పోలీసులు కొత్తగూడెం జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించి నాటుసార తయారీ స్థావరాన్ని ధ్వంసం చేశారు. ఇటీవల దుమ్ముగూడెం పోలీసుల వాహన తనిఖీల్లో భాగంగా సుజ్ఞానపురం గ్రామానికి చెందిన అనేక మంది ద్విచక్ర వాహనంపై నాటు సారాను తరలిస్తూ పట్టుబడ్డారు. ఎన్నిసార్లు హెచ్చరించిన సారా తయారీని ఆపకపోవడంతో



దుమ్ముగూడెం పోలీసులు స్పెషల్ పార్టీ పోలీసులు సుజ్ఞానపురం గ్రామ సమీపంలో మెరుపు దాడులు నిర్వహించి అక్రమంగా నాటుసారా తయారు చేస్తున్న స్థావరాన్ని ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో 2500 లీటర్ల బెల్లం పాకం, 60 లీటర్ల నాటు సారా, నాటు సారాకి ఉపయోగించే డ్రమ్ములను పోలీసులు ధ్వంసం చేశారు. మంది అక్రమ సంపాదనే జయంగా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ అమెనియో విషపూరిత రసాయనాలతో నాటు సారాను తయారు చేస్తున్నారని, వీరిపై కఠిన చర్యలు తీసుకుంటామని దుమ్ముగూడెం పోలీసులు హెచ్చరించారు. ఎవరైనా నాటు సారాన్ని తయారు చేయడం గాని విక్రయించడం గాని చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దుమ్ముగూడెం పోలీసులు హెచ్చరించారు.. ఈ దాడుల్లో భద్రాద్రికొత్తగూడెం జిల్లా సిఐ బి.అశోక్ బాబు, దుమ్ముగూడెం ఎస్ఐ కేశవరావు, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



## జీలుగు విత్తనాలు పంపిణీ

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం పిఏసిఎస్ కార్యాలయంలో సంఘ చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి చేతుల మీదుగా రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై ఇస్తున్న జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. 30 కేజీల జీలుగు విత్తనాలను రూ.1116కు రైతులకు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తున్న జీలుగు విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, జిలుగు విత్తనాల కోసం వచ్చే రైతులు తమ ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్ బుక్ జిరాక్స్‌ను తీసుకురావాలని ఈ సందర్భంగా చైర్మన్ ఎల్లారెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సీఈవోయు ముత్తయ్య, కార్యాలయ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఆర్‌టీసీ బస్ ఢీ కొని వ్యక్తి మృతి

చర్ల ప్రభాతవార్త:



చర్ల మండల పరిధిలోని తెగడ బ్రిడ్జి సమీపంలో ఆర్‌టిసి బస్ ఢీ కొని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాచలం డిపోకు చెందిన బస్ చర్ల వస్తుండగా చర్ల నుండి స్వగ్రామం అయిన శివలింగాపురం మోటార్ వెహిల్‌తో వెళ్తుండగా బస్ ఢీ కొనడంతో తలకు బలమైన గాయం అవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. శివ లింగాపురం గ్రామానికి చెందిన పొడియం కన్నయ్య తన మేనకొడలు వివాహం జూన్ 4వ తేదీన ఉండటంలో వివాహ పత్రికలను ఛత్తీస్‌ఘడ్‌లోని పూసుబాక గ్రామంలో ఉండటంతో వారికి పత్రికలు ఇచ్చి స్వగ్రామానికి చేరుకుంటున్న క్రమంలో ప్రమాదం జరిగింది. మృతుడి స్వస్థలం సిజిలోని గుడ్రాజు కాగా సుమారు ఇరవై ఏళ్ల క్రితం వలస వచ్చి శివ లింగాపురం గ్రామంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని కుటుంబ సభ్యులతో జీవిస్తున్నాడు. భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. విహాయ సమయంలో కుటుంబ పెద్ద మృతి చెందటంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

## జ్యోతి చందు జీపీఏ పట్ల పీఓ అభినందనలు

భద్రాచలం ప్రభాతవార్త:



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలల్లో పదవ తరగతి వరకు చదివి పదవ తరగతి ఫలితాలలో కోవాసి జ్యోతి చందు అత్యుత్తమ 10 జీపీఏ సాధించి తోటి విద్యార్థినీలకు విద్య పట్ల మక్కువ కలిగించి వారిలో స్ఫూర్తి నింపడానికి మార్గదర్శకురాలిగా నిలవడం చాలా సంతోషమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో అశ్వరావుపేట మండలం ఊట్లపల్లి గ్రామానికి చెందిన కోవాసి జ్యోతి చందు భీమునిగూడెం ఏజిహెచ్ఎస్ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి 10 జీపీఏ అత్యుత్తమ ర్యాంకు సాధించి పాఠశాలకు, వారి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావడం చాలా సంతోషమని ఈ విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని తోటి విద్యార్థినీలు కూడా అత్యుత్తమ మార్కులతో పాసై మంచి పేరు తేవాలని కోరుతూ 10 జీపీఏ సాధించిన కోవాసి జ్యోతి చందుకు ప్రోత్సాహక బహుమతి అందించి పాఠశాల హెచ్ఎంకు, విద్యార్థిన్ని అభినందిస్తూ పదవ తరగతి పూర్తికాగానే చదువు మాని వేయ వద్దనిపై చదువులు చదివి అత్యుత్తమ ర్యాంకులు సాధించి మంచి ఉద్యోగంలో స్థిరపడాలని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భీముని గూడెం ఆశ్రమ పాఠశాల హెచ్ఎం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## యుగపురుషుడు నందమూరి తారక రామారావు

**-ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు**

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:



నందమూరి తారకరామారావు ఒక యుగ పురుషుడుని పేదల అభ్యున్నతం కోసం పనిచేసిన మహోత్ర నాయకుడు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్‌లు అన్నారు. మంగళవారం నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా భద్రాచలం కూనవరం రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్నికల నిబంధనవలికి అనుగుణంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి భారీ కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సరోజినీ వృద్ధాశ్రమంలో 150 మంది వృద్ధులకు పాలు పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ చేసినా సేవ కార్యక్రమాలు, అదేవిధంగా పరిపాలన విధానాలు ప్రజా సంక్షేమ పథకాలు ఎన్టీ రామారావు వచ్చిన తర్వాతే భారతదేశంలో ప్రజా సంక్షేమం అంటే ఏంటో తెలిసిందని అన్నారు. ఈ ప్రపంచంలో తెలుగువారు ఉన్నంత వరకు ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ఎన్టీఆర్ ఆలోచనలకు అనుగుణంగా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తెలుగు వారు ఉన్నంతకాలం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. జూన్ నాలుగో తారీఖు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం ఆంధ్రాలో ప్రభంజనం సృష్టించి అధికారాన్ని చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడుసు మల్లి జగదీష్, చావ లక్ష్మీనారాయణ, ఎండి.అలీమ్ ఖాన్, బాసిన రామకృష్ణ, రామారావు, పరిమి శీను, తెలుగుదేశం పార్టీ నాయకులు కుంచాల రాజారాం, కంభంపాటి సురేష్‌కుమార్, కోనేరు రాము, నూతలపాటి దాసయ్య తదితరులు పాల్గొన్నారు.



# జూన్ 4న కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఇతర రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ జూన్ 4న నిర్వహించు పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉండేలా చూసుకోవాలని, గుర్తింపుకార్డులు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలన్నారు. ప్రతీ అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా కౌంటింగ్ హాల్‌లో నిర్దేశిత రౌండ్ల వారీగా కౌంటింగ్‌ను కట్టుదిట్టంగా పూర్తి




చేయాలని, ప్రతీ రౌండ్ ముగిసిన తరువాత సంబంధిత టేబుల్ కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. జూన్ 4న ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, అనంతరం ఈవీఎం యంత్రాల ఓట్ల లెక్కింపు ప్రారంభించాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ సకాలంలో కౌంటింగ్ ప్రక్రియ ముగిసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, అదేవిధంగా కౌంటింగ్ కేంద్రం వద్ద హైస్పీడ్‌తో కూడిన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్‌లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకొని వెళ్లడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ప్రతీ కౌంటింగ్ కేంద్రం వద్ద ఫలితాలు ప్రకటించేందుకు ప్రత్యేకంగా మీడియా సెంటర్‌ను ఏర్పాటుచేయాలని, ప్రతీ రౌండ్ ఫలితాలను ప్రకటించేందుకు ఒక జిల్లా సీనియర్ అధికారిని మీడియా సెంటర్‌లో ఇన్‌చార్జిగా నియమించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో సదుపాయాలను పరిశీలించి కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం సమర్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులకు, రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తరువాత శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం ఈవీఎం యంత్రాలను గోడౌన్‌కు తరలించేందుకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేసుకోవాలన్నారు. వీడియో సమావేశం అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ సక్రమంగా నిర్వహించేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవసరమైన మేరకు అధికారులను, సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో డీఎస్.వెంకన్న, సంబంధిత ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## విత్తన దుకాణాలు తనిఖీ

*బోనకల్, మే 28, ప్రభాతవార్త*



మండల పరిధిలోని విత్తన దుకాణాలను మధిర వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి సర్వసుద్ది సరితలు మంగళవారం తనిఖీ చేశారు. ఈ వానాకాలంలో మండల పరిధిలో పత్తిసాగు ముందస్తు అంచనా 17718 ఎకరాలు ఉంటుందని, విత్తన దుకాణాల్లో పత్తి విత్తనాలకు సంబంధించి 8160 ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్ని దుకాణాల్లో 15 నుంచి 20 రకాల కంపెనీ పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. అన్ని రకాల కంపెనీ పత్తి విత్తనాలు సుమారు ఎకరాకు 10 నుంచి 12 క్వింటాల్ దిగుబడి వస్తుందని, రైతులందరూ అన్ని రకాల పత్తి విత్తనాలు విత్తే ముందు నేలలో తగిన తేమ శాతం ఉండేలా చూసుకోవాలన్నారు. 60 మి.మి వర్షపాతం నమోదు అయినపుడు పత్తిసాగుకి నేల అనుకూలంగా ఉంటుందని తెలిపారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు 104మంది విద్యార్థుల గైర్హాజరు

*జనగామ టౌన్, మే 28 ప్రభాతవార్త :*

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయసంవత్సరం అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు మూడవరోజైన మంగళవారం ప్రశాంతంగా జరిగాయని, పరీక్షలకు మొత్తం 104మంది విద్యార్థిని విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో ఆంజనేయరాజు తెలిపారు. ఈసందర్భంగా డీఐఈవో మాట్లాడుతూ శుక్రవారం నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కాగా, మంగళవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 1357మంది హాజరు కావాల్సి ఉండగా 54మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 1303మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు హాజరు కావాల్సిన మొత్తం విద్యార్థులు 323మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 22మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 301మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 471మంది విద్యార్థులకు గాను 20మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు కాగా 451మంది హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 142మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 8మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు కాగా 134మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. మంగళవారం ఉదయం జరిగిన ప్రథమ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 1680మంది విద్యార్థులకు గాను 76మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 1604మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 613మంది విద్యార్థులకు గాను 28మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 585మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు డీఐఈఓ తెలియచేశారు.

## హనుమాన్ స్వాముల చాలీసా పారాయణం

*తరిగొప్పుల, మే 28 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక చెన్నకేశవస్వామి దేవాలయంలో హనుమాన్ మాలదారులు హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా చాలీసా పారాయణం, ఉత్సవ మూర్తికి మన్యుసూక్త అభిషేకం, హనుమాన్ హోమాన్ని పురోహితుడు సతీష్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సాయంత్రం స్థానిక భక్తాంజనేయస్వామి దేవస్థానం నుంచి వాడవాడనా స్వామివారి శోభాయాత్ర చేశారు. స్వాములు తాళ్లపల్లి రాజు, సుంకరి యాదగిరి, ఏడెల్లి రంజిత్, క్రాంతి, అరుణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టీఆర్ జయంతి ఉత్సవాలు



*రఘునాథపల్లి, మే 28 ప్రభాతవార్త :*

తెలుగుజాతి ఆరాధ్యదైవం బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొక్క చంద్రబాబు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి 101ఉత్సవాల సందర్భంగా రఘునాథపల్లి మండలకేంద్రంలో మండలపార్టీ అధ్యక్షులు బొక్క రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేసి కేక్ కట్‌చేశారు. అనంతరం వారు మట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పి తొమ్మిది నెలల వ్యవధిలోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమాజమే దేవాలయం ప్రజలే నాదేవుళ్ల అనే నినాదంతో రాష్ట్రంలో అధికారంలోకి రావడం జరిగింది. కూడు గూడు నీడ అనే నినాదంతో పటేల్ పట్వారి వ్యవస్థను కూకటివేళ్లతో పీకేసి ప్రజాస్వామ్యంను ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చిన మహనీయుడు స్వర్గీయ ఎన్‌టీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీనవర్గాలకు అండగా ఉంటూ సమాజంలో అనేక రుగ్మతలను రూపుమాపి స్త్రీలకు ఆర్థిక, సామాజిక స్వేచ్ఛను కల్పించిన గొప్ప వ్యక్తి అని పొగిడారు. ఈనాటి తరం యువకులు నాడు ఎన్‌టీఆర్ చేసిన సంస్కరణలను నెమరువేసుకొని రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకరావడానికి ప్రజలు కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎడ్ల మల్లేశం, ఉమ్మగోని నర్సయ్య, ఎండి.జహంగీర్, సీనియర్ నాయకులు కొమరంజి నకీర్తన త్రయ్య, పిన్నింటి మల్లారెడ్డి, కదునూరి మధుసూదన్, మల్ల మల్లేశం, తుడి యాదగిరి, బీర్రు యాదగిరి, శాతర్ల రవి, పొదల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



*బోనకల్, మే 28, ప్రభాతవార్త*

తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు మంగళవారం టిడిపి కార్యాలయంలో మండలాధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆనాటి రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో టిడిపిని స్థాపించి 9 నెలల కాలంలో అధికారం చేపట్టారని అన్నారు. పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగు ప్రజలు ఎన్టీఆర్‌ని మర్చిపోరని, భవిష్యత్ తరాల వారికి ఎన్టీఆర్ గొప్పతనం గురించి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తుళ్లూరు కొండలరావు, సాదినేని శివరామకృష్ణ, మండేపూడి గోర్కి, ఏసుపోగు నాగేశ్వరరావు, తూము పురుషోత్తం, మామిళ్ల నర్సింహారావు, మామిళ్ల కొండలరావు, చేబ్రోలు జనార్ధన్‌రావు, బొగ్గవరపు రామచంద్రయ్య, కంచర్ల చిన్నప్ప, కంచేటి వెంకటేశ్వర్లు, పులగం హనుమంతరావు, ఏనుగు శంకర్, బంధం అనిల్ కుమార్, బంధం హుస్సేన్, గుడారి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి కుట్టుశిక్షణ తోడ్పాటు

*చెన్నారావుపేట, మే 28, ప్రభాతవార్త*

ఇంటికే పరిమితమయ్యే మహిళలకు కుట్టు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ రేణుకదేవి అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేట గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వారి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కుట్టుశిక్షణా కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. నిర్వాహణ ఎలా ఉంది మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంట్లోనే స్వయం ఉపాధి పొందేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందులో కుట్టు శిక్షణకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. కుటుంబ అవసారాలతో పాటు ఆదాయాన్ని ఎంచుకోవచ్చన్నారు. అలాగే పాఠశాల విద్యార్థులకు పూర్తి స్థాయిలో దుస్తులు ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



చుంచుపల్లి, మే 28 - (ప్రభాతవార్త): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు సీపీఐ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యుడు దుర్గరాశి వెంకన్న ఆధ్వర్యంలో బాబూక్యాంప్‌లో నిర్వహించారు. ఎన్టీఆర్ అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేశారు. పార్టీలకు అతీతంగా సీనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాంజీ, తాళ్లూరి మధు, బోయిన నరసింహారావు, శంకర్, తాళ్లూరి మణిదీప్, డింపు, గంగాధర్, మేఘు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర వైద్యసేవల్లో అలసత్వం కూడదుః కలెక్టర్ ప్రియాంక ఆల



కొత్తగూడెం కలెక్టరేట్, మే28 - (ప్రభాతవార్త): అత్యవసర వైద్యసేవల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలుంటాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. పినపాక పట్టినగర్‌లో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హర్షవర్ధన్ (14) అనే బాలుడు మృతిచెందాడు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రధానాసుపత్రి సూపరింటెండెంట్ రాధామోహన్‌ను మృతిచెందిన బాలుడికి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో అందించిన వైద్యసేవలపై కలెక్టర్ ప్రశ్నించారు. ప్రమాద బాధితులు, అత్యవసర వైద్యసేవల సమయాల్లో మెరుగైన వైద్యాన్ని అందించాలని, ఆయా సమయాల్లో బాధితుల ప్రాణాలను నిలపడంలో ప్రతి క్షణం విలువైందని గుర్తుచేసుకోవాలన్నారు. ప్రధాన ఆస్పత్రిలో అన్ని సదుపాయాలు ఉన్నప్పటికి ఇతర ప్రాంతాలకు పంపించడం పట్ల కలెక్టర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఆర్ఎంఓ పుష్పలత, డ్యూటీ డాక్టర్లు పాల్గొన్నారు.

# కిష్టారం ఓసీని సందర్శించిన మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ డైరెక్టర్



రుద్రంపూర్, మే 28 - (ప్రభాతవార్త): సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని కిష్టారం ఓసీని మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ తరుణ్ కత్తుల సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం శాలెంరాజు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కిష్టారం ఓసీలోని ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్, కండీషన్స్ గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. తగు సూచనలు, సలహాలు చేశారు. సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు జేవీఎల్ గణపతి, కిష్టారం ఓసీ పీఓ నరసింహారావు, ఎన్విరాన్‌మెంట్ మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ కాలేజీకి అటాచ్ హాస్టల్‌కు అనుమతులు మంజూరు చేయాలి



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 28 - (ప్రభాతవార్త): సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీకి అటాచ్డ్ హాస్టల్‌కు అనుమతులు మంజూరు చేయాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ కోరారు. ఈ మేరకు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి వినతి పత్రాన్ని అందించారు. కొత్తగూడెం నడిబొడ్డున ఉన్న సింగరేణి సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నో సౌకర్యాలతో మంచి విద్య అందించాలని స్కూళ్లు, కాలేజీలు స్థాపించడం జరిగింది. అందులో భాగంగా సింగరేణి మహిళా జూనియర్ కాలేజీకి అటాచ్ హాస్టల్ పర్మిషన్లు ప్రభుత్వం నుంచి తీసుకుంటే ప్రతీ నెలా విద్యార్థులకు మెస్ ఛార్జీల రూపంలో రూ.500 మంజూరు అవుతాయని, నిరుపేద విద్యార్థులకు మంచి సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ఈ విషయంపై చొరవ చూపి ఎలాగైనా అనుమతులు వచ్చేలా చూడాలని కోరారు. ఈ విషయాన్ని సీఎండీ దృష్టికి తీసుకెళ్లి ఎలాగైనా అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు.

# నేటి నుంచి పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

కొత్తగూడెం టౌన్, మే 28 - (ప్రభాతవార్త): కొత్తగూడెం సొసైటీ పరిధిలోని రైతులకు బుధవారం నుంచి పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు సొసైటీ సీఈవో పాండ్ల సారయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలు జీలుగులు 60 శాతం సబ్సిడీపై రైతులకు అందించడం జరుగుతుందని అన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు తప్పనిసరిగా పట్టాపాస్ పుస్తకం, ఆధార్ కారునడ జిరాక్సు తమ వెంట తీసుకురావాలని సూచించారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొత్తగూడెం టౌన్, మే 28 - (ప్రభాతవార్త): విద్యుత్ లైన్ల మరమ్మతులో భాగంగా బుధవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఈ హేమచంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఏవవర్‌హౌసింగ బస్తీ, ఫ్యూన్ బస్తీ, గంగాహుస్సేన్ బస్తీ, ఎస్‌సీబీ నగర్, గరిమెళ్లపాడులో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ తప్పులపై విచారణ జరిపించాలి



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 28 - (ప్రభాతవార్త): ఇంటర్మీడియట్ బోర్డు అధికారుల నిర్లక్ష్యం ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ చేసిన వారు అలసత్వం వహించి తప్పులుగా ప్రశ్నాపత్రాలు దిద్దడం వల్ల వేలాది మంది విద్యార్థులకు నష్టం వాటిల్లిందని, మెరిట్ స్టూడెంట్‌మొదటి సంవత్సరంలో వచ్చినమార్కులు రెండో సంవత్సరంలో వచ్చిన మార్కులు చూస్తే చాలా వ్యత్యాసం ఉంద, దీనిపై విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షహీందాదా డిమాండ్ చేశారు. పేపర్ వాల్యుయేషన్ ఇష్టానుసారంగా జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలని, దీనివల్ల చాలా మంది విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని, ఇలాంటి తప్పులు మరలా దొర్లకుండా ఉండేందుకు తగిన విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

# గాయపడిన వారిని పరామర్శించిన ఎస్టీ సెల్

లక్ష్మీదేవిపల్లి, మే 28 - (ప్రభాతవార్త): బీజేపీ రౌడీమూకల దాడిలో గాయపడిన కాంగ్రెస్ నాయకులు చింతా రమేష్, కొంపెల్లి వీరయ్య లను లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు మంగళవారం పరామర్శించారు. గత ఆదివారం పాల్వంచ మండలం పెద్దమ్మతల్లి



గుడిలో జరిగిన ఫంక్షన్‌లో బీజేపీ రౌడీమూకలు వీరిపై దాడి చేసి గాయపర్చారని, ఈ విషయం తెలుసుకున్న వారు మంగళవారం హమాలీ కాలనీలో ఉన్న వారి నివాసానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. వారిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని కోరారు. పూనెం శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు బదావత్ అనూష, భూక్యా పద్మ, పూనెం సంధ్య, చింతా సుజాత, సేవ, పడిగ వెంకన్న, మాజీ ఉప సర్పంచ్‌లు పరామర్శించిన వారిలో ఉన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ఖాజా మొయినుద్దీన్ సేవలు మరువలేనివి



చంద్రుగొండ, మే 28 - (ప్రభాతవార్త): సీపీఐ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ ఖాజా మొయినుద్దీన్ సేవలు మరువలేనివని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం మండల సీపీఐ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ ఖాజా మొయినుద్దీన్ (80) అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. ఆయన మరణవార్త తెలుసుకున్న ఎమ్మెల్యే కూనంనేని, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాలు చంద్రుగొండలోని ఆయన నివాసానికి వెళ్లి మృతదేహంపై సీపీఐ జెండాను కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ పార్టీ ఓ నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని చెప్పారు. ఈ ప్రాంత రైతులు కార్యకర్తలు, కర్షకుల కోసం ఎనలేని పోరాటాలు నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించడం జరిగిందని అన్నారు. సంతాపం తెలిపిన వారిలో చంద్రుగొండ జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, దారా వెంకటేశ్వరరావు, గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ మేడా మోహన్‌రావు, బొర్రా కేశవరావు, రామనాథం, పెద్దిన్ని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రాయి రాజా, చల్లపల్లి రాజా, సీఐటీయూ మండల కార్యదర్శి రాముడుగు వెంకటాచారీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి జయంతి వేడుకలు



చంద్రుగొండ, మే 28 - (ప్రభాతవార్త): నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం చంద్రుగొండ మండల టీడీపీ ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముందుగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామస్తులకు పులిహోర పంపిణీ చేశారు. తెలుగుమాత పౌరుషాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయులలో



నందమూరి తారక రామారావు ఒకరన్నారు. సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగప్రవేశం చేపట్టి తెలుగు జాతి పౌరుషాన్ని ఢిల్లీకి తాకేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో చాపలమడుగు వెంకటేశ్వర్లు, కొడుమూరి సత్యనారాయణ, లాల్ అహనమద్, ప్రసాద్, కిరణ్, చిరుమామిళ్ల కిరణన, బేతి కృష్ణార్జున్, పద్దం వెంకట్, ఓటు వేణు, దడిగల మల్లేష్, పోడియం శేఖర్, మోహన్‌రావు, రామారావు, రామోజీ, పరమేశ్వరరావు, శోభన్‌లు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్

### - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం అర్బన్, మే 28 - ప్రభాతవార్త:
తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరనీయుడు ఎన్టీఆర్ అని, దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన వ్యక్తి,సినీ పరిశ్రమలో సైతం తనకు తానే సాటి అని నిరూపించుకున్న గొప్ప నటుడు ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం రాత్రి ఎన్టీఆర్ జయంతిని నిర్వహించారు. ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూనంనేని పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, వాసిరెడ్డి మురళి, వంగా వెంకట్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, భాగం మాధవరావు, వర్ధన్‌రావు, వెంకటేశ్వర్లు, గండు శ్రీను, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పెంపుదలకు పూడికతీత పనులు



కామేపల్లి, మే 28 ప్రభాతవార్త :
కామేపల్లి మండలం పింజరమడుగు పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు శరవేగంగా సాగుతున్నాయి.ప్రధానంగా చెరువులో,చెక్ డ్యామ్‌లో పూడికతీత పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.402 మంది కూలీలు పూడికతీత పనులలో పాల్గొంటున్నారు.అదేవిధంగా పంట కాలువలు ఏర్పాటు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.చెరువులో పూడిక తీసిన మట్టిని రైతులు భూసారం పెరుగుదల కొరకు ఎరువుగా చేలల్లకు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు.పంట కాలువలు ఏర్పాట్లలో పింజరమడుగు ఆదర్శంగా నిలిచింది.పూడిక తీత పనులలో సైతం ముందు వరుసలో నిలిచింది.కూలీలు గ్రూపులు వారిగా ఏర్పడి ఆయా పనులను నిర్వహిస్తున్నారు.ఆయా పనులను ఎంపిడివో జి.రవీందర్,ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్ సుప్రియ, పంచాయతీ కార్యదర్శి అనురాధ పరిశీలించారు.కూలీల హాజరు శాతం, చేసిన పని,సాధిస్తున్న ప్రగతి, క్షేత్రస్థాయిలో వేసవికాలం దృష్ట్యా పని ప్రదేశంలో కల్పిస్తున్న సదుపాయాలను ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.కమలకుమారి ని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ నిబంధనల మేరకు ఆశించిన స్థాయిలో కూలీలకు పని ప్రదేశంలో టెంటు, తాగునీరు, వైద్యం ఓఆర్ఎస్ వంటి సదుపాయాలు కల్పిస్తూ ఉండటం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.కూలీలు, పేదలకు మండువేసవిలో పనుల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు ఫీల్డ్ అసిస్టెంట్ కమలకుమారి తెలిపారు. ఏది ఏమైనా పింజరమడుగు పంచాయతీలలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా కొనసాగుతుండటం, కూలీలకు చేతినిండా పని కల్పించి ఉపాధి కల్పించి నిర్దేశించిన లక్ష్యాలు అధికమిస్తుండటం హర్షణీయం.అదే విధంగా పచ్చదనం పెంపుదలకు మన ఊరు మన నర్సరీ ఎంతగానో దోహదపడుతున్నాయి.తెలంగాణకు హరితహారం కార్యక్రమం లో భాగంగా పచ్చదనం ను మరింతగా పెంపొందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మన ఊరు.. మన నర్సరీ కార్యక్రమాన్ని చేపట్టి అమలు చేస్తుంది.అందులో భాగంగా పంచాయతీలో నర్సరీలలో పూలు, పండ్లు, నీడను ఇచ్చే మొక్కలు ఆశాజనకంగా పెరుగుతున్నాయి.నర్సరీలో 5వేల మొక్కలపెంపకాన్ని చేపట్టారు.అట్టి మొక్కలను వన సేవక్‌లు సంరక్షిస్తూ వాటి అభివృద్ధికి కృషి చేస్తున్నారు.పంచాయతీ ప్రజలకు వర్షాలు కురిసాక ఇంటింటికి మొక్కల పంపిణీ, రహదారులకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్‌చేపట్టనున్నారు. నర్సరీలలో నిమ్మ, దానిమ్మ, వేప, చింత,గానుగ, మామిడి తదితర మొక్కలను పెంచుతున్నారు.అందుకు గాను వన సేవకులకు తగిన వేతనం చెల్లిస్తున్నారు.నర్సరీలలో మొక్కల పెంపకం విషయమై ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.కమలకుమారి ప్రత్యేక చొరవ చూపుతున్నారు.

## స్కూల్ యూనీఫాం కుట్టడం వెంటనే పూర్తి చేయాలి: కలెక్టర్



పాల్వంచ టౌన్, మే 28 - ప్రభాతవార్త:
పాఠశాలలు తెరిచే నాటికి స్కూల్ యూనీఫాం కుట్టి అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. మంగళవారం మున్సిపాలిటీపరిధిలోని సీతానగర్ కాలనీలో జరుగుతన్న యూనీఫాం కుట్టు మిషన్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. తగు సూచనలు చేశారు. పిల్లలకు కొలతల ప్రకారం జాగ్రత్తగా స్కూల్ డ్రెస్ తయారు చేయాలని సూచించారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ విద్యాచందన, డీఈవో వెంకటేశ్వర చారీ, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఎంఈవో శ్రీరాంమూర్తి, ఏఈఈలు లీలావతి, మల్లికార్జున్, ఎంపీవో నారాయణ, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, సీసీలు పద్మావతి, శ్రీను పాల్గొన్నారు.

## వలస ఆదివాసీ భూముల్లో ప్లాంటేషన్ పనులు మానుకోవాలి



ములకలపల్లి, మే 28 ప్రభాతవార్త :
సాగుభూముల్లో ప్లాంటేషన్ పనులు చేపట్టొద్దని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకులు లక్ష్మణ్ కోరారు. మంగళవారం తోగ్గూడెం గ్రామంలో జరిగిన వలస ఆదివాసీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చత్తీస్‌గఢ్ నుంచి ఆదివాసీలు ఈ ప్రాంతానికి వలస వచ్చి 30 ఏళ్లు దాటుతుందన్నారు. పోడు భూములు సాగుచేసుకుంటూ ఇక్కడే జీవనం సాగిస్తున్నందున వారికి అటవీ హక్కుల హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ అటవీ అధికారులు వారి భూములు ప్లాంటేషన్ పనులు చేపట్టేందుకు సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తుందని, ఇలాంటి చర్యలను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీలు సాగుచేసే భూములు ప్లాంటేషన్ పనులు చేపట్టవద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఆదివాసీ భూముల్లో ప్లాంటేషన్ పనులు చేపట్టేందుకు అటవీ అధికారులు సిద్ధమవుతున్నారని తమ దష్టికి వచ్చిందని, ఇలాంటి ప్రజావ్యతిరేక పనులు మానుకోవాలని అటవీశాఖను కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జీవన విధానం నాయకులు క్రాంతి సోయం బాపూరావు, తాటి రవి, ఎర్రగోళ్ల రామారావు, బషీర్ పాల్గొన్నారు.

## ఆర్ఎంపీకి ఆర్ఎంపీల సంఘం ఆర్థికసాయం



ములకలపల్లి, మే 28 ప్రభాతవార్త :
ఆపదలో ఆసుపత్రిలో ఉన్న ఆర్ఎంపీ రాముకు ములకలపల్లి మండలంలోని ఆర్ఎంపీల సంఘం ఆధ్వర్యంలో రూ.20వేలు ఖమ్మం ఆసుపత్రికి వెళ్లి కుటుంబసభ్యులకు మంగళవారం ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు విశ్వాస్, కార్యదర్శి రఫీ, ఆర్ఎంపీలు నాగరాజు, సత్యనారాయణ, రాంబాబు, కొమరయ్య, నవీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




### పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## కొత్వాల దంపతులను అభినందించిన డీసీసీబీ సీఈవో



పాల్వంచ, మే 28 - ప్రభాతవార్త:
ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు, ఆయన సతమణి విమలాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ సీఈవో ఆబీద్ ఉర్ రెహ్మాన్ అభినందించారు. మంగళవారం పాత పాల్వంచలోని కొత్వాలను సీఈవోతో పాటు డీసీసీబీ ఏజీఎం వెంకటేశ్వర్లు, పాల్వంచ మేనేజర్ స్వప్న, సూపర్ వైజర్ వనమా సురేష్, ఎఫ్‌వో వెంకటేశ్వర్లు, సొసైటీ సీఈవో లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టీఆర్ జయంతి వేడుకలు






పాల్వంచ అర్బన్, మే 28 - ప్రభాతవార్త:
పాల్వంచ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. పాల్వంచలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తెలంగాణ తెలుగు రైతు అధ్యక్షుడు కాపా కృష్ణమోహన్ పాల్గొని మాట్లాడుతూ... ఎన్టీఆర్ ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా తెలుగువారి ఆరాధ్య దైవంగా రాజకీయాలంటే మానవసేవే మాధవ సేవగా ఆయన పారదర్శకంగా భావించి సేవలు అందించారని అనార్నరు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిలారు నాగేశ్వరరావు, వడ్లముడి పూర్ణ, శ్రీకాంత్, కొత్త కృష్ణ, నాగరాజు, బత్తిన దుర్గారావు, రంగయ్య, శ్రీను, రామారావు, తెలుగు యువత నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆస్పత్రి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

పాల్వంచ క్రైం, మే 28 - ప్రభాతవార్త:



పాల్వంచలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రైవేట్ వ్యక్తి పుట్టినరోజు వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేయించడం, కేరింతలు చేస్తూ ఆస్పత్రి వాతావరణంలో ఇబ్బంది కలిగించిన వైద్యులు, సిబ్బందిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రేవంత్‌యువసేన జిల్లా కన్వీనర్ వానపాకుల రాంబాబు డిమాండ్ చేశారు. రోగులకు వైద్యం అందించాల్సిన వైద్యులు, సిబ్బంది ఈ విధంగా ప్రైవేట్ వ్యక్తుల పుట్టినరోజులు జరపడం ఏంటని ఆయన ప్రశిననంచారు. ఆస్పత్రి సూపరింటెండెంట్‌పై, ఆస్పత్రి సిబ్బందిపై ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# గుట్కా విక్రయాలపై నిషేధం

**తెలంగాణా సర్కార్ ఆదేశం**

**1.5లక్షల పాన్ దుకాణ యజమానుల ఆమోదం**

**దేశవ్యాప్తంగా అన్నిరాష్ట్రాల్లోనూ కఠిన ఆంక్షలు**

**ఉత్తర్ ప్రదేశ్‌లో మాత్రం అమ్మకాలు**




**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఆరోగ్యాలను హరించివేస్తున్న "గుట్కా-పాన్‌మసాలా" విక్రయాలను తెలంగాణా సర్కార్ నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 24 నుంచీ ఏడాదిపాటు ఈ నిబంధనలు అమలులో ఉంటాయని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. నిజానికి ఒక్క ఉత్తర్ ప్రదేశ్‌లో మాత్రమే సుప్రీం జారీచేసిన స్టే ఉత్తర్వుల కారణంగా వీటి అమ్మకాలు అక్కడ సాగుతున్నాయి తప్ప, తత్తిమా దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలూ కఠినంగానే వ్యవహరిస్తున్నాయి. ఈ క్రమంలోనే మన తెలంగాణాలో కూడా ఇంతకుముందే కట్టుదిట్టమైన నిఘా ఉన్నప్పటికీ, ఆచరణలో మాత్రం యంత్రాంగం అదుపు చేయలేకపోయింది. పేరుకి నిషేధమే తప్ప, పాన్‌షాపులేం ఖర్మ, కిరాణా దుకాణాల్లో కూడా అనేక చోట్ల గుట్కా, పాన్‌మాసాలా అమ్మకాలు విచ్చల విడిగా కొనసాగడం అందరికీ తెలిసిందే. అప్పుడప్పుడు అధికారుల హడావిడే గానీ, జరిగేపని జరుగుతూనే ఉండేది. ఈ పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం వీటి తయారీ, నిల్వలు, సరఫరా, విక్రయాలపై తాజాగా నిషేధం విధించింది. ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవరినీ సహించరాదని, అడుగడుగునా నిఘా పెంచాలని ఆదేశించింది. అనారోగ్యానికి కారణమైన ఈ పొగాకు ఉత్పత్తుల నియంత్రణకు చిత్తశుద్ధితో పనిచేయాలంటూ, ఫుడ్‌సేఫ్టీ స్టాండర్డ్ చట్టం-2016 ని ఉటంకిస్తూ ఆ శాఖ కమీషనరేట్ ఉత్తర్వులు ఇచ్చింది. తెలంగాణా పాన్‌దుకాణాల యజమానుల సంఘ అధ్యక్షులు మహ్మద్‌సలాద్దీన్‌దాఖినితోనూ సర్కార్ సంప్రదింపులు జరిపిన మీదట వారు కూడా ఇందుకు తమ ఆమోదాన్ని తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.5లక్షల పాన్‌షాపులున్నాయని, ఐతే చీయింగ్ టొబాకో, జర్దా, ఉత్పత్తుల విక్రయాలకు మాత్రం అనుమతి ఇవ్వాలని దాఖిని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ తయారీ కుటీర పరిశ్రమలా మారి, దీనిమీద వేలాది పేద కుటుంబాలు ఆధారపడి బతుకుతున్నందున పెద్దమనసుతో ఈ విషయాన్ని పరిశీలించాలని ఆయన కోరారు. ఇదిలా ఉంటే అత్యధిక జనసాంద్రత గల ఉత్తర్‌ప్రదేశ్‌లో మాత్రం పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉండటం విశేషం. నిజానికి అల్హాబాద్ హైకోర్టు గుట్కా-పాన్‌మసాలా వినియోగపు నిషేధాన్ని అమలుచేయాలని ఆదేశించింది. ఐతే దీనిపై కొఠారీ ప్రొడక్ట్స్, ధర్మపాల్-సత్యపాల్ లిమిటెడ్, పిఅండ్‌జె ఏరోమ్యాటిక్స్ అండ్‌పాన్ ఫ్లేవర్స్ కంపెనీలు అలహాబాద్ హైకోర్టు తీర్పుని సుప్రీంలో సవాల్ చేయగా, 2013 ఫిబ్రవరి 25న వీరికి కొన్ని సాంకేతిక కారణాల మూలంగా అక్కడ స్టే లభించింది. అందువల్ల అక్కడ అమ్మకాలు యదావిధిగా కొనసాగడం గమనార్హం.

## స్కూల్ యూనిఫాం కుట్టడం వెంటనే పూర్తి చేయాలి: కలెక్టర్

పాల్వంచ టౌన్, మే 28 - ప్రభాతవార్త:



పాఠశాలలు తెరిచే నాటికి స్కూల్ యూనీ ఫాం కుట్టి అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. మంగళ వారం మున్సి పాలిటీ పరిధిలోని సీతానగర్ కాలనీలో జరుగుతన్న యూనీఫాం కుట్టు మిషన్ కేంద్రాలను ఆమె పరిశీ లించారు. తగు సూచనలు చేశారు. పిల్లలకు కొలతల ప్రకారం జాగ్రత్తగా స్కూల్ డ్రెస్ తయారు చేయాలని సూచించారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ విద్యాచందన, డీఈవో వెంకటేశ్వర చారీ, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఎంఈవో శ్రీరాంమూర్తి, ఏఈఈలు లీలావతి, మల్లికార్జున్, ఎంపీవో నారాయణ, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, సీసీలు పద్మావతి, శ్రీను పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు**




**కార్పొరేషన్, మే 28, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎనికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. మంగళవారం నాడు స్థానిక సుందరయ్యభవన్ నందు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం అధ్యక్షతన జరిగిన సిపిఐ(ఎం) జిల్లా కమిటి సమావేశంలో పోతినేని పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంట రుణాలను మాఫీ చేస్తానని ప్రకటించిందనీ, తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో పంటల సాగుకు అప్పుల కోసం రైతులు తిప్పలు పడుతున్నారు. తీసుకున్న అప్పులు తీర్చలేక ప్రభుత్వం రాయితీ చెల్లించకపోవడంతో బ్యాంకులు కొత్త రుణాలు ఇవ్వడం లేదన్నారు. దీంతో రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని పేర్కొన్నారు. పంట సీజన్ ప్రారంభమైంది కాబట్టి వెంటనే నూతన రుణాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సన్నద్ధమవ్వాలి

**-సీఈవో వికాస్‌రాజ్**

**- లెక్కింపు కేంద్రాల్లో సదుపాయాలపై దృష్టిసారించాలి**

**కొత్తగూడెం కలెక్టరేట్, మే28 - ప్రభాతవార్త:**



పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) వికాస్‌రాజ్ అన్నారు. జూన్4న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు, నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లాల ఎన్నికలాధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో మంగళవారం సీఈవో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీఈవో వికాస్‌రాజ్ మాట్లాడుతు కౌంటింగ్ రోజున ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో లెక్కింపును ప్రారంభించాలని అనంతరం ఈవీఎం యంత్రాల ఓటింగ్ లెక్కింపును ప్రారంభించాలన్నారు. ప్రశాంత వాతావరణలో కౌంటింగ్ కొనసాగేలా కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయాన్ని కల్పించాలన్నారు. కేంద్రాల్లోకి కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకువెళ్లడానికి అనుమతి లేదన్నారు. గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పక పాటించాలన్నారు. సకాలంలో కౌంటింగ్ ప్రక్రియను ముగించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్‌ల వారిగా రౌండ్ల విధానంలో లెక్కింపును చేపట్టాలన్నారు. ప్రతిరౌండ్ ముగిసిన తరువాత ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి రౌండ్ ఫలితాలను ప్రకటించేందుకు జిల్లాస్థాయి సీనియర్ అధికారిని ఇంఛార్జిగా నియమించాలన్నారు. ఫలితాల వెల్లడి, ప్రకటించిన అనంతరం శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లకు అవసరమైన తాగునీరు, భోజన సదుపాయాలను కల్పించాలన్నారు. జిల్లాల ఎన్నికల అధికారులు కౌంటింగ్ కేంద్రాల్లోని సదుపాయాలను పరిశీలించి నిర్వహణ సన్నద్ధతపై దృవీకరణ పత్రాన్ని అందజేయాలన్నారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం ఈవీఎం యంత్రాలను గోడౌన్‌ల తరలింపుకు వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. సమావేశం అనంతరం కలెక్టర్ స్థానిక అధికారులతో మాట్లాడుతు కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లను నిబంధనలకు అనుగుణంగా కల్పించాలన్నారు. కౌంటింగ్ అనంతరం ఈవీంఎలను గోడౌన్‌కు తరలించేందుకు ఏర్పాట్లకు ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం తహసిల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ డీటీ రంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక శిక్షణ శిబిరంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-ఐటీడీఏ పీఓ ప్రతిక్ జైన్**

**భద్రాచలం ప్రభాతవార్త:**



సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలో గల పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ శిబిరం ద్వారా ఇచ్చే శిక్షణలో ప్రతి విద్యార్థి పాల్గొనేలా చేసి, ప్రతి యొక్క విద్యార్థులపైన ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతి ఒక్కరు పాస్ అయ్యే విధంగా కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా గత మూడు సంవత్సరాలుగా పదో తరగతి లేదా ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ఐటీడీఏ ద్వారా కంప్యూటర్, సెల్ఫోన్ రిపేరింగ్, ఎలక్ట్రీషియన్, ఫోటోగ్రఫీ, డ్రైవింగ్, బ్యూటీషియన్, హోటల్ మేనేజ్మెంట్, ఇతర నైపుణ్య శిక్షనలో ఐటీడీఏ పరిధలో గల యువ శిక్షణ కేంద్రాలలో కల్పించడం జరుగుతుందని, అందుకు ఆసక్తి గల గిరిజన విద్యార్థులు భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో గల భవిత సెల్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరుతూ, ఇతర వివరాల కొరకు 8143840 906, 6302608905 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన అన్నారు.

# జూన్ 9న గ్రూప్-I ప్రిలిమినరీ పరీక్షలు

### పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఖమ్మం, మే 28, (ప్రభాతవార్త):**



జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆదేశాలకనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్స్, డిపార్టమెంట్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లకు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణపై చేపట్టిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నియమ నిబంధనల ప్రకారం గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణ చేయాలని అధికారులు ఆదేశించారు. మొదటిసారిగా బయోమెట్రిక్ పద్ధతిన పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. జిల్లాలో మొత్తం 52 సెంటర్లు ఏర్పాటు చేయగా, 18403 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవనున్నట్లు ఆయన అన్నారు. డిపార్ట్మెంట్ అధికారులు పరీక్షల ముందు రోజు పరీక్షా కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు పరిశీలించి, నివేదిక సమర్పించాలని అన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఒక రోజు ముందే తమ పరీక్ష కేంద్రాన్ని తెలుసుకోవాలని తెలిపారు. జూన్ 1 నుండి అభ్యర్థుల హాల్టికెట్స్, టిజిఎస్పిఎస్సి సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి ఉదయం 9.00గంటలకే చేరుకోవాలని అన్నారు. ప్రతి కేంద్రంలో ఉదయం 10.00గంటలకు గేట్లు మూసివేయాలని అధికారులను ఆదేశించారు. మహిళా అభ్యర్థులను తనిఖీలు చేయడానికి ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పరీక్ష హాల్లో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థికి అభ్యర్థికి ఒక మీటరు దూరం పాటించేలా చూడాలని అన్నారు. ప్రతి అభ్యర్థి హాల్ టికెట్తో పాటు ప్రభుత్వ గుర్తింపుకార్డులు,ఆధార్, పాన్కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి వెంట తెచ్చుకోవాలని తెలిపారు. హాల్ టికెట్పై అభ్యర్థి ఫోటో సరిగా లేకపోతే గెజిటెడ్ అధికారిచే అటెస్టెడ్ చేయించుకొని, సొంత డిక్లరేషన్ రాసి ఇవ్వాలని, 3పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్,



డిపార్ట్మెంటల అధికారులకు కూడా సెల్ఫోన్లు అనుమతిలేదన్నారు. అభ్యర్థులకు ఎలక్ట్రానిక్స్ గాడ్జెట్స్, సెల్ఫోన్లకు అనుమతి లేదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి ప్రసాదరావు, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.జాన్బాబు, ఎస్బిఐటి ప్రిన్సిపాల్ డి.రాజకుమార్, జిల్లా అధికారులు ఫ్లయింగ్ స్క్వాడ్స్, డిపార్ట్మెంట్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన సినీ సంగీత విభావరి

**ఖమ్మం కల్చరల్, మే 28,(ప్రభాతవార్త):**

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతిని పురస్కరించుకొని స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో మంగళవారం సాయంత్రం స్వర్గీయ ఎన్టి.రామారావు జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్వరమాధురి కల్చరల్ యూనిట్ నిర్వహించిన సినీ సంగీత విభారి ప్రేక్షకులను అలరించింది. తెలుగు చలన చిత్ర రంగ అగ్రేణి కథానాయకుడు, నవరసాలు పండించే విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, నటరత్న, పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారకరామారావు నటించిన సినిమాల నుండి సినీ గీతాలు ప్రముఖ గాయని గాయకులు ఆలపించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ శేఖర్బాబు, ఉపాధ్యక్షులు ఎ.వున్నయ్య, కార్యదర్శి ఎస్.ప్రకాష్, కేతినేని హరిశ్చంద్ర, అడ్వకేట్ జెల్లా లక్ష్మీనారాయణ, అవరపల్లి లక్ష్మీనారాయణ, వెంపటి హరినారాయణ పాల్గొన్నారు.

## విత్తనాలు అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు

### సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీహరి హెచ్చరిక

**రఘునాథపాలెం, మే 28, (ప్రభాతవార్త):**



విత్తన దుకాణదారులు ఎవరైనా గరిష్ట ధరల కన్నా అధిక ధరలకు అమ్మిన ఎడల చర్యలు తీసుకుంటామని రఘునాథపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి హెచ్చరించారు. జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్దత్ మేరకు మంగళవారం మండలంలోని విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విత్తనాలు సంస్థ ప్రాసెసింగ్ ప్లాంట్ను కూడా పరిశీలించారు. ఈ ప్రక్రియ భాగంగా ఉన్న స్టాక్ రిజస్టర్లు రికార్డులు ధృవీకరణ పత్రాలు పరిశీలించిన అనంతరం డీలర్లకు పలు సూచనలు చేశారు. రైతులందరూ అధికృత డీలర్ల వద్ద ప్రభుత్వ లైసెన్స్ కలిగి ఉన్న వారి వద్ద నుండి విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్ దృష్టిలో పెట్టుకొని విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా ఆయా దుకాణాల నుండి రసీదులు పొందాలని వివరించారు. ఒక వేళ రైతులను నమ్మించి గుడ్డ సంచుల్లో గాని విత్తనాలు విక్రయిస్తే శిక్ష తప్పదు అన్నారు.గ్రామాల్లో ఎవరైనా వ్యవసాయ శాఖ అధికారులకు పోలీసులకు సమాచారాన్ని అందించాలన్నారు. దుకాణదారులు చట్టపరంగా వ్యాపారం చేయాలని ఎవరైనా కఠినంగా వ్యవహరిస్తే నష్టపోతారని చెప్పారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కరరావు, వ్యవసాయశాఖ అధికారులు సిబ్బంది అధికృత డీలర్లు పాల్గొన్నారు.

## మానవహక్కుల పరిరక్షణ ప్రజాసమితి తెలంగాణ రాష్ట్ర చైర్పర్సన్గా న్యాయవాది పోలిశెట్టి

**ఖమ్మం లీగల్, మే 28, (ప్రభాతవార్త):**




మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి తెలంగాణ రాష్ట్ర చైర్పర్సన్గా ఖమ్మంకు చెందిన ప్రముఖ న్యాయవాది పోలిశెట్టి పద్మావతిని నియమించారు. ఈ మేరకు మంగళవారం మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి జాతీయచైర్పర్సన్గా డాక్టర్ చలమాల హైమవతి నియామకపత్రాన్ని అందజేశారు. న్యాయవాదిగా ఎన్నో సేవలందిస్తూ సామాజిక సేవా కార్యక్రమంలో పద్మావతి పాల్గొన్నారు. వీరి సేవలను గుర్తించి రాష్ట్ర చైర్పర్సన్గా నియామకం పొందారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం మరింతగానే సేవలందిస్తానని న్యాయవాది పద్మావతి తెలిపారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## ఎన్టిఆర్ 101వ జయంతి వేడుకలు


**కార్పొరేషన్, మే 28, (ప్రభాతవార్త):**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 101వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మంగళవారం నగర మేయర్ పునకొల్లు నీరజ పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీలకు ఆస్తిలో వాటా ఉండాలని చట్టం తెచ్చినా, బలహీన వర్గాలకు లక్షలాదిగా ఇళ్లు కట్టించినా ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. అన్ని కులాల వారికి ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల వారికి తెలుగుదేశం పార్టీలో ఉన్నత పదవులు కల్పించారన్నారు. తెలంగాణలో బడుగు, బలహీన వర్గాలని పట్టి పీడిస్తున్న పటేల్ పట్వారి వ్యవస్థని రద్దు చేసి తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకి ఆరాధ్యదైవంగా మారారన్నారు.. ఎన్టిఆర్ అంటే ఓ శక్తి తెలుగు ప్రజలు బ్రతికిన్నంత కాలం వారి హృదయాలలో ఎన్టిఆర్ బ్రతికే ఉంటారన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టిఆర్ 101 జయంతి వేడుకలు

**కార్పొరేషన్, మే 28, (ప్రభాతవార్త):**



నగరంలోని టిడిపి పార్టీ ఆధ్వర్యంలో టిడిపి జిల్లా పార్టీ డాక్టర్ రామనాథన్, కేతినేని హరీష్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను ఎన్టిఆర్ భవనం వద్ద ఎన్టిఆర్ విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి వంద అడుగుల కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న వారికి ధన్యవాదాలు

**దుమ్ముగూడెం (ప్రభాతవార్త):**



దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం గ్రామంలో బూత్ నెంబర్ 229లో ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లందరికి కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు వీరమాచినేని వినల్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం లక్ష్మీనగరం గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓటింగ్లో పాల్గొన్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పోలింగ్ బూత్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఏజెంట్గా బాధ్యతలు నిర్వహించిన డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య స్ఫూర్తి ఎంతో మంది కాంగ్రెస్ శ్రేణులకు ఉత్సాహం కలిగించిందని కొనియాడారు.. ఓటర్లు ఓటింగ్లో పాల్గొనేందుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కూడా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సీరపు అప్పల రెడ్డి, గద్దం బాలాజీ, సందీప్ రెడ్డి, రాజస్వామి, సిద్ది ప్రవీణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.




# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- జూన్ 2న తెలంగాణ రన్, అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళి
- మణుగూరు ఏరియా ఇన్‌చార్జి జీఎం లక్ష్మిపతిగౌడ్

*మణుగూరు, ప్రభాతవార్త, మే 28 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్నిఏర్పాట్లు త్వరగా పూర్తిచేయాలని ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మిపతిగౌడ్ అన్నారు. ఆయన మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ



కార్యక్రమంలో భాగంగా జూన్ 2న మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీహాలు వద్దగల తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్‌సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. అక్కడి నుంచి తెలంగాణ రన్‌ను ప్రారంభించి, హనుమాన్‌టెంపుల్ వద్దగల అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటల నుంచి భద్రాద్రి స్టేడియంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు ఏరియా ఉత్తమ కార్మికులను సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజలతో పాటు కాలనీవాసులు, సింగరేణీయుల కుటుంబసభ్యులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్వోటూ జీఎం డి.శ్యామ్ సుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు నర్సిరెడ్డి, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, డీజీఎంలు కే.వెంకట్రావు, సలగల రమేష్, అనురాధ, డీవైసీఎంవో డాక్టర్ మేరీకుమారి, ఎస్ఈ మధుసూదన్, డీవైఎస్ఈ శోభన్‌బాబు, పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, మదార్‌సాహెబ్, సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ బ్రిడ్జీ కిందకు వర్షపునీరు రాకుండా చర్యలు తీసుకోవాలి

- మణుగూరు ఏరియా పీకేఓసీ పీవోకు టీబీజీకేఎస్ నాయకుల వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, మే 28 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పీకేఓసీ-2 గనికి వెళుతున్న మార్గంలో అండర్‌బ్రిడ్జీ కిందికి వర్షపునీరు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ ఇన్‌చార్జి నాయకులు నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం పీకేఓసీ పీవో లక్ష్మిపతిగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కొండాపురం భూగర్భగని, కొత్తగా ఏర్పాటైన పీకేఓసీ-2 సైట్ ఆఫీసు నుంచి లారీలు పెద్దఎత్తున వెళుతున్నాయని తద్వారా దుమ్ముధూళి విపరీతంగా వెలువడుతుందని, దుమ్ము నివారణకు కూడా చర్యలు తీసుకోవాలని కోరినట్లు టీబీజీకేఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగట్టు రామాచారి, బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, మే 28 :*



మణుగూరు మండలం రాజుపేట గ్రామానికి చెందిన ఊడల నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో మంగళవారం మృతుని కుటుంబసభ్యులను మండల మున్నూరుకాపు సంఘం నాయకులు పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం కోఆర్డినేటర్ వలసాల వెంకటరామారావు, అధ్యక్ష, కార్యదర్శులు వన్నం కృష్ణమోహన్, గాండ్ల సురేష్, తూపుడి శ్రీనివాస్, బత్తిని రామచందర్, కొట్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘననివాళి

*మణుగూరు, ప్రభాతవార్త, మే 28 :*

మణుగూరు మండల తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసిరెడ్డి చలపతిరావు, బచ్చల భారతి, కే.చంద్రమోహన్, భద్రయ్య, మల్లీడి లోకేష్, ఖరీమున్నీసాబేగం, ఉమాకర్, సీహెచ్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## మణుగూరులో ఇద్దరు దొంగల అరెస్ట్

- 10 తులాల బంగారం, 9 తులాల వెండితోపాటు ద్విచక్రవాహనం స్వాధీనం
- మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్

*మణుగూరు, ప్రభాతవార్త, మే 28 :*



మణుగూరు మండలంలో వరుస చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 10 తులాల బంగారం, 9 తులాల వెండితో పాటు ఒక ద్విచక్రవాహనం, ఒక ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్ తెలిపారు. ఆయన మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మణుగూరు హనుమాన్ టెంపుల్ వద్ద ఎస్సై రాజేష్‌కుమార్ మంగళవారం ఉదయం వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదేసమయంలో అశ్వాపురం నుంచి మణుగూరు వైపు బజాజ్‌పల్సర్ వాహనంపై ఓ వ్యక్తి అనుమానాస్పదంగా వస్తూ కనిపించడంతో అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా.. భూపాలపల్లికి చెందిన దురిశెట్టి స్వామినిరంజన్‌గా తెలిపాడు. అతను తనతోపాటు మోహన్ అనే ఇద్దరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, భూపాలపల్లి, రామగుండం తదితర ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడ్డట్లు విచారణలో తేలింది. మణుగూరు పోలీస్‌స్టేషన్, కొత్తగూడెం 1 టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలలో వీరిపై గతంలో 14కేసులు నమోదయ్యాయన్నారు. వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వీరిని అరెస్ట్‌చేసి అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 10 తులాల బంగారం, 9 తులాల వెండితో పాటు ఒక ద్విచక్రవాహనం, ఒక ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకొని ఇద్దరినీ కోర్టుకు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై మేడ ప్రసాద్, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

*పినపాక, మే 28, ప్రభాతవార్త*



తెలుగు దేశం వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి వేడుకలు పార్టీ కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం మండలాధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధనయ నాయకుడిగా, వెనుకబడిన అట్టడుగు బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ప్రజా నాయకుడని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికారం కోసం చెక్కు చెదరని క్రమశిక్షణతో పార్టీ ఆదేశానుసారం పని చేస్తున్న కార్యకర్తలకు, అభిమానులకు త్వరలోనే మంచి రోజులు రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ నబీ, కొంపల్లి నాగేశ్వరరావు, రాయపురెడ్డి సుబ్బారావు, కొండేరు వెంకటేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

*అశ్వాపురం,మే28,ప్రభాతవార్త.*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 101జయంతి వేడుకలు మంగళవారం మండలకేంద్రంలో టిడిపి మండల అధ్యక్షుడు తుళ్యూరి ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు తుళ్యూరి ప్రకాష్ మాట్లాడుతూ ఎన్టీఆర్ అమలుచేసిన సంక్షేమపథకాలు నేటికి అమలవుతున్నాయని ,ప్రజలకు అందుబాటులో పాలన ఉండేందుకు తహశీల్ వ్యవస్థను రద్దుచేసి మండలాలు ఏర్పాటు చేశారని,మగవారితో సమానంగా ఆడపిల్లలకు ఆస్తిలో సగభాగం ఇవ్వాలని చట్టం చేశారని,వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు అమలుచేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఎంపీటీసీ తుళ్యూరి గంగాభవాని నాయకులు బానోత్ సదర్‌లాల్ రాయల భాస్కరరావు ముప్పారావు భాస్కర్ తుళ్యూరి వీరయ్య హోంసిద్ సత్యనారాయణ నర్రా సంపత్ డాక్టర్ సాయినాథ్ చెరుకూరి నాగేష్ అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## నాటు సారా స్థావరాలపై అధికారుల దాడులు

*పినపాక, మే 28, ప్రభాతవార్త*



మండల పరిధిలోని దుగినేపల్లి గ్రామంలో నిషేధిత నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మణుగూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐ కిశోర్ బాబు తెలిపిన వివరాలు.. విశ్వసనీయ సమాచారం మేరకు మండల పరిధిలోని దుగినేపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గ్రామంలో నాటుసారా కాస్తున్న విషయం తెలుసుకుని ఆ స్థావరాలపై స్థానిక ఇబయ్యారం ఎస్ఐ వెంకటప్పయ్య సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. నాటు సారాలో వాడే ముడి సరుకులను సహ్లె చేసే వారిపై సైతం కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. నాటు సారా కాచినా, అమ్మినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారీ జరిమానాలతో పాటు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దాడుల్లో 700 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలో నాటుసారా వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. నాటు సారా కాచే వారిపై బైండోవర్ కేసులో నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. బైండోవర్ కేసు ఉల్లంఘించిన వారిపై లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఎక్సైజ్ ఎస్ఐ కిశోర్‌బాబు, ఇ.బయ్యారం ఎస్ఐ వెంకటప్పయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : ప్రజాపంథా

## ఎరువులు, విత్తనాలు అందుబాటులోఉంచాలి

*గుండాల, మే 28 ప్రభాతవార్త :*

రైతాంగ సమస్యలు సత్వరమే పరిష్కరించాలని ఖరీఫ్ సీజన్ ప్రారంభమౌతుండటంతో ఎరువులు, విత్తనాలు అందుబాటులో లేవని దీంతో రైతులు ఇబ్బందులకు గురౌతున్నారని అఖిల భారత ప్రగతిశీల రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బొర్ర వెంకన్న, సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా డివిజన్ నాయకులు ఈసం శంకరన్నలు అన్నారు. తసీల్‌దార్ కార్యాలయంలో పలు డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీప్ సీజన్ ప్రారంభం కానుండటంతో దళితులకు, గిరిజన రైతులకు ప్రభుత్వం 50 శాతం సప్సిడీపై ఎరువులు, విత్తనాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. 2024 సంవత్సరంలో స్వామినాధన్ కమీషన్ సిఫార్సులు అమలుచేసి రైతులకు రెండింతలు ఆదాయం తెచ్చిపెడతామని అమలుచేయ కుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నాయని గతంలో లాగానే రైతులకు ఎరువులు, విత్తనాలు వ్యవసాయ పరికరాలపై రాయితీపై అందజేయాలని అన్నారు. పంటలకు భీమా సౌకర్యాన్ని అందజేసి అతివృష్టి, అనావృష్టి భారి నుండి రైతులకు ఆదుకోవాలని పాలక ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని గద్దెనెక్కి కాలయాపన చేయడం సరైంది కాదని అన్నారు. వరికి 500 బోనస్ ఇప్పటివరకు ఏరైతుకూ ఇవ్వలేదని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వచ్చే సీజన్ నుండి కేవలం సన్న వడ్లకే బోనస్ వర్తిస్తుందని కొత్త నిబంధనలు పెట్టడం సరైంది కాదన్నారు. పాలకులు రెండునాల్కల ధోరణిని అవలంభించడం రైతులను మోసం చేయడంకాదాఅని ప్రశ్నించారు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేలరూపాయల నష్టపరిహారాన్ని అందించాలని లేనియెడల దశలవారీగా ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రత్తి, మిర్చికి గిట్టుబాటు దరలు అందడంలేదని నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అందించాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శ కొమరం వాంతయ్య, వాంకుడోత్ అజయ్, తెల్లం రాజు, పూనెం మంగయ్య, సనప కుమార్, ఈసం కృష్ణ, ఎనగంటి గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

*ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త28:*

ఉమ్మడి అంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, నటుడు నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) 101వ జయంతి వేడుకులనుమంగళవారం టీడీపీ మండల పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళిలర్పించారు.ఈ సందర్భరంగ ఎన్టీఆర్ పార్టీ స్థాపన తరువాత ప్రజల్లో వచ్చిన రాజకీయ



చైతన్యాన్ని గుర్తు చేశారు.అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు,పండ్లుపంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపేందర్,



క్లింట్‌రోష్,సాల్మన్‌రాజ్,భాస్కర్,అరుణ,వెంకటసా్వమి,శ్రీనివాస్,మెగిలి,వాసు,ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న పశుసంపద

*మరిపెడ,మే28,ప్రభాతవార్త*

ప్రతి రైతు పాడిపశువులను తమ ఇంటి సభ్యులుగా చూస్తూ కుటుంబంలో ఒకరిలా చూసుకుంటారు. పశువులకు ఏ చిన్నపాటి జబ్బు చేసినా వెంటనే వాటికి పశువైద్యునితో చికిత్స అందిస్తారు. అలాంటి పశువులు నేడు కనుమరుగవుతున్నాయి. రైతులు పశువులకు నోరు లేకపోయినా వాటిపట్ల అమితమైన ప్రేమను, అనురాగాలను పంచుకుంటారు. అలాంటి అన్నదాత నేడు పశువులను సంతలో విక్రయిస్తున్నారు. రైతులకు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, అభివృద్ధికి ఎంతగానో సహాయపడుతూ పాడిపరిశ్రమ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాంటి పశువులు నేడు కనుమరుగవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా సంతల్లో అమ్ముతున్న పశువులు సుమారు 80శాతం మారుమూల ప్రాంతాల నుండి హైద్రాబాద్, విజయవాడ చుట్టుప్రక్కల ప్రాంతాలకు తరలివెళ్తున్నాయి. గిరిజన తండాలతో పాటు గ్రామాల్లోనూ, జిల్లాలోనూ పశుసంపద గణనీయంగా తగ్గిపోతుంది. పూర్వం ఏదైనా గ్రామానికి వెళితే ఇండ్లలో పశువుల కోసం పాకాలు నిర్మించే వారిని ఆ పాకాల్లో పదుల



సంఖ్యలో పశువులు వాటితో పాటు వ్యవసాయ పనిముట్లు కనిపించేవి. రైతులు రసాయన ఎరువులు వాడకుండా పూర్తిగా పేడపై ఆధారపడి వ్యవసాయం చేసుకొని అధిక దిగుబడి సాదించేవారు. వేసవికాలం వచ్చిందంటే చాలా ఇళ్లలో ఒకటి, రెండు తప్పా మిగతావన్ని అమ్ముకుంటున్నారు. దీన్ని దళారులు ఆసరాగా చేసుకొని చుట్టుప్రక్కల గ్రామాల నుండి కొనుగోలు చేసి హైద్రాబాద్, విజయవాడలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు రైతులు పశువులను పొషించే శక్తి లేదని విక్రయిస్తున్నారు. మరికొన్ని పశువులు వేసవి కాలంలో మేతకు వెళ్లి విద్యుత్ ప్రమాదాలకు గురై మరణిస్తున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే ఏ ఒక్కరో ఇద్దరో ఎద్దులతో వ్యవసాయం చేస్తున్నాడు. మిగతా వారంతా ట్రాక్టర్‌లపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు సబ్సిడి ఎద్దులు, పాడి పశువులతో పాటు పశుగ్రాసాన్ని సబ్సిడి రూపంలో ఇస్తే కొంతవరకైనా గిరిజన తండాలతో పాటు గ్రామాల్లో పూర్వ వైభవం వస్తుందని మండల రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఇల్లందు ఏరియా కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



*ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త28:*

ఇల్లందు ఏరియా పరిధిలోని కేటిసీ,జేకేటిసీ,సీహెచ్‌పీ, హస్టిటల్,వర్కషాప్,ఎస్ అండ్‌పీసీ,సివిల్,తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులు వారు ఎదరకుంటున్న సమస్యలనుఏరియా జీఎం జాన్ ఆనంద్ దృష్టికి మంగళవారం తీసుకోని వెళ్ళారు.ఈ సందర్భంగ అన్ని విభాగాల అధికారులతో సూదీర్ఘంగ చర్చించారు.కార్మికులుఎదురుకుంటున్న సమస్యల పై దృష్టి సారించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయుసీ అనుబంధ సింగరేణి కాలరీస్‌వర్కర్ డిప్యూటి కార్యదర్శి సారయ్య,ఏరియా బ్రాంచి కార్యదర్శి నజీర్ ఆహ్మద్,బ్రాంచి ఉపాధ్యాక్షుడు దాసరి రాజారామ్,సహయా కార్యదర్శి గడదాసునాగేశ్వరరావు,ముస్తాఫా,సుందర్,జయరాజ్,ఆజ్మీర కిషోర్,రంజీత్‌కుమార్,ఒరెం శ్రీను,రామారావు,అధికారులు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన మాటను సీఎం నేరవేర్చాలి



*ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త28:*

ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీ అభివృద్ధికి కృషి చేస్తానని,రాజకీయ పరంగ అన్ని రకాల సదుపాయాలు రిజర్వేషన్ కలిపిస్తానని హామీ ఇచ్చారని దానీ ప్రకారం ఇచ్చిన మాటను నేరవేర్చాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు,ప్రసాద్, సమ్మయ్యలు సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు.మంళవారం ఫెన్షర్స్ భవనంలో గోచికొండ సత్యనారయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో అయన పాల్గొని మట్లాడుతూ,స్దానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషను కలిపిస్తాన్నవిషయాన్ని గుర్తు చేశారు.ఇతర సంఘాల మాదిరిగా బీసీలు అందరు ఐక్యంగ ఉంటు అన్ని రంగాల్లో అభివృద్ది చెందెందుకు ఒకరిఒకరు సహకరించుకోవాలన్నారు.అనంతరం పలువురు బీసీ సంఘంలోకి చేరేందుకురాగా వారికి బీసీ సంక్షేమ సంఘం కండువా కప్పి అహ్వానించారు.

## పద్మ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, మే 28 ప్రభాతవార్త :*

2025గణతంత్ర దినోత్సవం పురస్కరించు కుని వివిధ రంగాలలో ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం అందచేసే పద్మ అవార్డులకు సిఫారసు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి బి.వెంకటరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ జిల్లాకు చెందిన వారు రాష్ట్ర, జాతీయస్థాయిలలో కళారంగం, సామాజికసేవ, ప్రజాసేవ, విజ్ఞానశాస్త్రం, ఇంజనీరింగ్, వ్యాపారం, పరిశ్రమలు, వైద్యశాస్త్రం, సాహిత్యం, విద్య, క్రీడలు తదితర రంగాలలో విశేష కృషిచేసిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత రంగాలలో సేవచేసిన వారు కార్యక్రమాలకు సంబంధించి 800పదాలకు మించకుండా వెబ్‌సైట్‌లో నింపాలని, దరఖాస్తులను సంబంధిత ధ్రువపత్రాలతో మూడుసెట్లను కలెక్టర్ కాంప్లెక్స్‌లో ఉన్న ఎస్-15లో జిల్లా యువజన, క్రీడల అధికారి కార్యాలయంలో 2024, జూన్ 3వ తేదీలోగా అందచేయాలని తెలిపారు.

# బోర్డర్ చెక్‌పోస్టులో ఎసిబి సోదాలు



**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** అశ్వారావుపేట సరిహద్దు చెక్‌పోస్టులో మంగళవారం ఎసిబి అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఖమ్మం ఎసిబి డిఎస్పీ రమేష్ నేతృత్వంలో అధికార బృందం లారీ డ్రైవర్ వలె మారువేషంలో వచ్చిన చెక్‌పోస్టులో దాడులు జరిపారు. ఈ దాడుల్లో రికార్డులను పరిశీలించి అనధికారికంగా ఉన్న నగదును గుర్తించారు. అనంతరం డిఎస్పీ రమేష్ మీడియాతో మాట్లాడుతూ సరిహద్దు చెక్‌పోస్టు వద్ద వస్తున్న ఆరోపణల నేపద్యంలో ప్లాన్ ప్రకారం చెక్‌పోస్టుపై దాడులు నిర్వహించామని అన్నారు. ఈ దాడుల్లో పలు అంశాలు బహిర్గతమైనట్లు తెలిపారు. ఇక్కడ ప్రైవేట్ వ్యక్తులను ఏర్పాటు చేసి వారి ద్వారా లారీ డ్రైవర్ల వద్ద వసూళ్ళకు పాల్పడుతున్నారని అన్నారు. లారీ డ్రైవర్ల వద్ద అన్ని కాగితాలు ఉన్నప్పటికి 16 చక్రాలకు ఇంత, 12 చక్రాలకు ఇంత అంటూ ఒక ప్లాన్ ప్రకారం వసూళ్ళు చేస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇక్కడ చేస్తున్న సిబ్బంది వద్ద అనిధికారికంగా ఉన్న రూ.35వేలు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని అవి ప్రభుత్వానికి అప్పగించనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ఇక్కడ డ్యూటీలో పనిచేస్తున్న అధికారి కనీసం యూనిఫామ్ వేసుకోలేదని ఎంతో ప్రాముఖ్యమైన సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిబి ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సావర్కర్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయం

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే28,ప్రభాతవార్త**



దేశ స్వాతంత్ర్య పోరాటంలో వీర్ సావర్కర్ పోరాట పటిమ నేటి తరానికి ఆదర్శప్రాయమని మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజి అసోసియేషన్ ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్‌కుమార్ అన్నారు. మంగళవారం నేతాజి సేవాసమితి ఆధ్వర్యంలో వీర్‌సావర్కర్ 141వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ మహాసభ నాయకత్వాన స్వాతంత్ర్య పోరాంటంలో ఆనాటి బ్రిటిష్ సేనలతో పోరాడిన యెధుడు సావర్కర్ అన్నాడు. 1931లో అస్పృష్యత నివారణకై రత్నగిరిలో పతిత్ పావన్ ఆలయం స్థాపించి అన్ని కులాల వారికి ప్రవేశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త సావర్కర్ అని కొనియాడారు. అతని ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కందుల నాగరాజు, నేతాజి సేవాసమితి ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌జి, కుదురుపాక వివేక్, డాక్టర్ రవీందర్‌నాయక్, ధర్మ జాగరణ రాణాశంకర్, విశ్వనాథం, మనోజ్ పురోహిత్, చిట్టిమల్ల రఘు, లక్ష్మీనారాయణ, మాస్టర్ ప్రజ్వాల్, సత్యనారాయణ, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టీఆర్ జయంతి వేడుకలు



**పాలకుర్తి, మే 28 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలకేంద్రంలో టీడీపీ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గజవల్లి వెంకన్న ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్‌టీఆర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్‌టీఆర్ శతజయంతి సందర్భంగా స్వర్గీయ ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పి తొమ్మిది నెలల వ్యవధిలోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమాజమే దేవాలయం ప్రజలే నాదేవుళ్లు అనే నినాదంతో రాష్ట్రంలో అధికారంలోకి రావడం జరిగింది. కూడు గూడు నీడ అనే నినాదంతో పటేల్ పట్వారి వ్యవస్థను కూకటివేళ్లతో పీకేసీ ప్రజాస్వామ్యంను ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చిన మహానీయుడు స్వర్గీయ ఎన్‌టీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీనవర్గాలకు అండగా ఉంటూ సమాజంలో అనేక రుగ్మతలను రూపుమాపి స్త్రీలకు ఆర్థిక, సామాజిక స్వేచ్ఛను కల్పించిన గొప్ప వ్యక్తి అని పొగిడారు. ఈనాటి తరం యువకులు నాడు ఎన్‌టీఆర్ చేసిన సంస్కరణలను నెమరువేసుకొని రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకరావడానికి ప్రజలు కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

## మానుకోట రాళ్ల ప్రతిఘటన భావితరాలకు స్ఫూర్తిదాయకం

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే28,ప్రభాతవార్త**

మానుకోట రాళ్ళ ప్రతిఘటన భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలంగాణ ఉద్యమ నాయకుడు శంతన్‌రామరాజు అన్నారు. మానుకోట



ఘటన జరిగిన పద్నాలుగేండ్లు పూర్తిఅయిన సందర్భంగా మంగళవారం రాళ్లకు పసుపుకుంకుమతో పూజలుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన నాటి ఘటన ప్రపంచ ఉద్యమాల చరిత్రలో మైలురాయివంటిదన్నారు. ఓదార్పు యాత్ర ముసుగులో తెలంగానతల్లి గుండెలమీద నడువాలకున్న జగన్మోహన్‌రెడ్డికి మానుకోట రాళ్ల తగిన గుణపాఠం నేర్పాయన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో గత పదేండ్లుగా ప్రజలు, ఉద్యమకారులు హిట్లర్ పాలనను చూశారని మార్పు కోరుకున్న ప్రజలు తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకున్నారన్నారు. ప్రతి ఉద్యమకారునికి 250గజాల ఇంటిస్థలం ప్రకటించడం గొప్పవిషయమన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజాసంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదే అని కొనియాడారు. ఏదిఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల కళ్ళల్లో ఆనందాన్ని నింపిందన్నారు. ఉద్యమనాయకులు కమ్మగాని కృష్ణమూర్తి, నాటి కాల్పుల్లో గాయపడ్డ గుగులోతు రాములునాయక్, కేయు ఉద్యమనాయకుడు పింద్రాల రాందాస్, తొలిదశ, మలిదశ ఉద్యమకారుడు గుంజె హన్మంతు పాల్గొన్నారు.

## శిఖం భూములను కాపాడకుంటే ఉద్యమం



**చెన్నారావుపేట, మే 28, ప్రభాతవార్త** పాపయ్యపేట ఊరచెరువు శిఖం భూములను కాపాడని పక్షంలో ఎంసిపిఐయు ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న అన్నారు. ఊరచెరువు శిఖం భూములను సమీపంలోని ఎల్లాయిగూడెం, పాపయ్యపేట, తదితర గ్రామాల తండాల రైతులు అన్యాక్రాంతం చేస్తున్న విషయం తెలసిందే. ఈ మేరకు ఎంసిపిఐయు ఆధ్వర్యంలో గ్రామస్తులు, రైతులు, మంగళవారం చెరువు వద్దకు చేరుకొని భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు రోజుకు చెరువు శిఖం కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. భూములు ఆక్రమించుకుంటూ పోతే చివరికి చెరువు ఉనికి కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. ఇంత జరుగుతున్నా గ్రామపంచాయతీ కాని ప్రజాప్రతినిధులు కాని సంబంధిత రెవిన్యూ, ఐబి అధికారులు పట్టించుకోక పోవడం సిగ్గు చేటన్నారు.

# అశ్వారావుపేట వార్త



**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## దమ్మపేటలో ఎన్‌టిఆర్ 101వ జయంతి వేడుక



**దమ్మపేట, మే 28 ప్రభాతవార్త:** మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, సినీ నటుడు నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక టిడిపి నాయకుడు స్వర్గీయ నాయుడు చెన్నారావు ఇంటివద్ద నిర్వహించారు. ఈ సందర భంగా నాయకులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఎండి వలీపాషా, నాయకులు గడ్డిపాటి సత్యం, నాయుడు వీరాస్వామి, బోగి సత్యం, పాడుపల్లి భద్రం, నాయుడు సుబ్బారావు, బందం శ్రీనివాసరావు, ఊకే కుమారి, కృష్ణయ్య, అల్లాడి అప్పారావు, కిరణ్ బాబు, కణితి లక్ష్మణరావు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## 108,102,1962లను పర్యవేక్షించిన ప్రాజెక్టు మేనేజర్



**అశ్వారావుపేట రూరల్, మే 28 ప్రభాతవార్త** 108,102,1962లకు సంబంధించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాజెక్ట మేనేజర్ భూమా నాగేందర్ మంగళవారం మండలంలోని వాటి యొక్క పనితీరును పర్యవేక్షించారు. వాహన నిర్వాహకులను, రికార్డును పరిశీలించిన ఆయన సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ నేపథ్యంలో సిబ్బంది పనితీరు పట్ల భూమా నాగేందర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 108 ఇఎంటి రాము, పైలట్ అన్వర్, 102 పైలెట్ ధర్మరాజు, 1962 రవి, వెటర్నరీ డాక్టర్ రాహుల్ కుమార్, ఇఎంఇ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యార్థిని అభినందించిన ఐటిడిఎ పిఓ

**అశ్వారావుపేట రూరల్, మే 28 ప్రభాతవార్త:**



10వ తరగతి పరీక్షా ఫలితాలలో 10/10 జిపిఎ మార్కులు సాధించిన మండల విద్యార్థినిని భద్రాచలం ఐటిడిఎ పిఓ ప్రతీక్‌జైన్ మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతిలో మండలంలోని ఊట్లపల్లి గ్రామానికి చెందిన కొవాసి జ్యోతి ఉత్తమ మార్కులు సాధించింది. జ్యోతి మండలంలోని భీమునిగూడెం ఆశ్రమ పాఠశాలలో చదువుకుంది. సదరు విద్యార్థినిని, తల్లిదండ్రులను ఐటిడిఎ ప్రాజెక్టు కార్యాలయంలో పిఓ అభినందించారు. పిఓ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో చదివి 10జిపిఎ సాధించడం మీ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావడం చాలా సంతోషకరమని అన్నారు. అనంతరం విద్యార్థినికి ప్రోత్సాహక బహుమతి అందజేసి భవిష్యత్‌లో ఉన్నత శిఖిరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భీమునిగూడెం పాఠశాల హెచ్‌ఎం పద్మ ఇతర సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

కారేపల్లి, మే 28, (ప్రభాతవార్త) :

స్వర్గీయ ఎన్టీ రామారావు యుగపురుషుడు అని టీడీపీ కొత్త కమలాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు దూదిపాళ్ళ భాస్కర్‌రావు కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు 101వ జయంతి వేడుకలను మండల పరిధిలోని కొత్త కమలాపురంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు దూదిపాళ్ళ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నివాళులర్పించి మిఠాయిలుచే పంచారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ..... ఎన్టీ రామారావు లాంటి మహోన్నత వ్యక్తి రాజకీయాలలో గాని, సినిమా రంగంలో గాని నభూతో న భవిష్యత్ అన్నారు. అనేక పౌరాణిక, సాంఘిక కుటుంబ కథా చిత్రాలలో అసమానంగా నటించి తనదైన ముద్ర వేసుకొని అదే విధంగా తెలుగుదేశం పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఏకైక వ్యక్తి మహోన్నత శక్తి ఎన్టీ రామారావు అని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అందరి హృదయాలలో చిరస్థాయిగా



నిలిచిన ఘనుడు ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐలు వడ్డే సంపత్, వడ్డే ఉదయ్, టీడీపీ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు గుత్తా గంగయ్య, వడ్డే రంగారావు, కేతారపు నర్సింహా, వేగినాటి రాంబాబు, శాగంటి కోటయ్య, దూదిపాళ్ళ ఉపేందర్, శాగంటి శ్రీనివాస్, ఆళ్ళ శ్రీనివాస్, సింగంశెట్టి బ్రహ్మయ్య, మార్క్యాపురం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలిచిన మైనార్టీ బీఆర్ఎస్ నేత గౌసుద్దీన్



కారేపల్లి, మే 28, (ప్రభాతవార్త) :

రోజువారి కూలీ పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న కుటుంబాల కడగండ్లను తెలుసుకొని తన వంత బాధ్యతగా సహకరించే క్రమంలో కుటుంబాలకు చేయూతనిచ్చిన మైనార్టీ నేత నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందజేసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్‌కె గౌసుద్దీన్ మంగళవారం కారేపల్లి భరత్‌నగర్ కాలనీకి చెందిన 20 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా నిత్యావసర వస్తువులు అందుకున్న కుటుంబాల వారు మాట్లాడుతూ.... మానవత్వం పరిమళించిన మంచి మనిషి గౌసుద్దీన్ అని ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ... వారి కుటుంబం ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎండి కలియుల్లాఖాన్, సోమందుల నాగరాజు, మైపా పీరయ్య, సద్దాం హుస్సేన్, అబ్దుల్లా, వాహెబ్, కొడుతల కృష్ణ, ఫిరోజ్, సోను, ముస్తాక్, సుమన్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ ఎన్‌టిఆర్ 101వ జయంతి వేడుకలు

వైరా, మే28,(ప్రభాతవార్త):

వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.రామారావు 101వ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఎన్‌టిఆర్ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసి పేదల సంక్షేమం కోసం పనిచేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని దశదిశలా వ్యాపింపజేసిన మహోన్నతమైన వ్యక్తి ఎన్‌టిఆర్ అని అన్నారు. ఆయన స్థాపించిన సంక్షేమ పథకాలు ఇప్పుడు



పరిపాలిస్తున్న రాష్ట్రాలు సైతం అమలు చేస్తున్నారని అన్నారు. కిలో రూపాయి బియ్యం పటేల్ పట్వారీ వ్యవస్థ రదున ఆడవారికి సమాన హక్కు లాంటి కొత్త పథకాలు శ్రీకారం చుట్టారని, బీసిలకు రాజకీయం ప్రవేశం కల్పించి చట్టసభల్లో సముచిత స్థానం కల్పించారని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళనే నినాదంతో పరిపాలన సాగించి ప్రజా సేవలో తరించారని కొనియాడారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండదపు మధుసూదన్‌రావు, అయ్యప్ప చౌదరి, గింజుపల్లి జనార్దన్, చావా రాణి, రాయల నారాయణరావు, అంజి వెంకటేశ్వర్‌రావు, చావా కాంతారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడుపునొప్పి తాళలేక సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని మృతి

వైరా, మే28,(ప్రభాతవార్త):

కడుపునొప్పి తాళలేక ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని బావిలో పడి మృతి చెందిన ఘటన వైరా మండలం నారపునేనిపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నారపునేనిపల్లి గ్రామానికి చెందిన దావులూరి కిరణ్‌కుమార్, ప్రసన్న దంపతులు ఇంటి కుమార్తె దావులూరి వర్షిత అలియాస్ వందన(23) అమెరికా ఎంఎస్ చదువుతున్న ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మండలం ఎరుకోపాడు బండి గోపితో వివాహం జరిగింది. పెళ్లయిన నాలుగు రోజులకే గోపి అమెరికా వెళ్లిపోవడంతో వర్షిత హైదరాబాద్‌లోని టెక్





మహేంద్ర కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తుంది. వర్షిత గత కొంతకాలం నుండి తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతుండగా గత నాలుగు రోజుల క్రితం తల్లిదండ్రులు హైదరాబాద్ వెళ్లి వర్షితను అక్కడే ఆసుపత్రిలో వైద్యం చేయించి రెండు రోజుల క్రిందట వర్షితను నారపునేనిపల్లిలోని తమ ఇంటికి తీసుకొచ్చారు. సోమవారం తల్లిదండ్రులతో యదావిధిగా ఉన్న వర్షిత సోమవారం రాత్రి తీవ్ర కడుపునొప్పిని భరించలేక ఇంటి ముందు ఉన్న మంచినీటి బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ వర్షిత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దు

కారేపల్లి, మే 28, (ప్రభాతవార్త) :



రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని ఎస్ఐ ఎన్ రాజారామ్ రైతులకు సూచించారు. కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ.... వ్యవసాయ సీజన్ ఆరంభం అయినందున రైతులు నకిలీ విత్తనాలు కొని పంట నష్టం తెచ్చుకోవద్దని, నాణ్యమైన విత్తనాలు మాత్రమే ఉపయోగించి వారి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. మార్కెట్‌లో పలు రకాల విత్తనాల కంపెనీలు అందుబాటులో ఉన్నప్పటికి లైసెన్స్ కలిగిన షాపులలో మాత్రమే విత్తనాలు కొనాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా రీసైకిల్డ్ సీడ్స్ వాడడం వల్ల, లేబుల్ లేనటువంటి సీడ్స్ వాడడం వల్ల పంట నష్టం వాటిల్లే అవకాశం ఉంది. కావున నాణ్యమైనటువంటి, లైసెన్స్ కలిగిన, సర్టిఫైడ్ కంపెనీలు అందించేటువంటి విత్తనాలు మాత్రమే ఉపయోగించాలన్నారు. మీ పరిసరాల ప్రాంతాలలో ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించినా, నిలువచేసినా, రశీదులు ఇవ్వకుండా అమ్మిన అలాంటి విత్తనాల షాపు యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అంతే కాకుండా షాప్ లేకుండా విత్తనాలు అమ్మినా, రెసికిల్ సీడ్స్ బ్లాక్‌లో అమ్మినా, ఇతర రాష్ట్రాల నుంచి కానీ, జిల్లాల నుంచి కానీ నకిలీ విత్తనాలను అందించినా పోలీసులకు సమాచారం అందివ్వాలని ఎస్ఐ కోరారు.

## ఎన్టీఆర్ ఆశయాలు సాధించాలి - త్రిపురం అంజన్‌రెడ్డి

గరిడేపల్లి, మే 28 (ప్రభాతవార్త)

ఉమ్మడి రాష్ట్రంలో ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలను సాధించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ 101 జయంతిని గరిడేపల్లిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతు ఎన్టీఆర్ పార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి పేదవారికి



కూడు,గూడు,గుడ్డ అందించడమే లక్ష్యంగా రెండు రూపాయలకు కిలో బియ్యం అందించి వారి గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచారని తెలిపారు. ఎన్టీఆర్ సినీరంగంలోనే కాకుండ రాజకీయరంగంలో కూడా చరిత్ర సృష్టించారని తెలిపారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని సమపాలల్లో ప్రజలకు అందించిన ఘనత సాధించారని, పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దుచేసి రాష్ట్రంలో బీసీలను అధికారంలోకి తీసుకొచ్చిన మహనీయుడని వర్ణించారు.అనంతరం పండ్లు,స్వీట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పాతకోటి లింగారెడ్డి, మండల అధికార ప్రతినిధి మరి రాములు ముదిరాజ్, యనమదల రామచం దర్‌రావు, పాతకోటి శ్రీనివాసరెడ్డి, మాచర్ల రవి, నకరికంటి సైదులు, తొడేటి వెంకటేశ్వర్లు, పెండెం వెంకట్రాములు, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 108 లో ప్రసవం....తల్లి,బిడ్డ క్షేమం...

గరిడేపల్లి, మే 28 (ప్రభాతవార్త)

అకస్మాత్తుగా పురిటి నొప్పులు రావడంతో ఒక మహిళ ఆసుపత్రికి తరలిస్తుండగా 108 వాహనంలోనే ప్రసవించిన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట శివారులో మంగళవారం చోటుచేసుకుంది.అప్పన్నపేట గ్రామానికి చెందిన బత్తిని శబరికి నెలలు నిండటంతో అనుకోకుండ పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో వెంటనే 108కి కాల్ చేయడంతో వాహనం వచ్చింది. 108 వాహనంలో శబరిని తీసుకుని ఆసుపత్రికి తరలిస్తుండగా పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108 వాహనంలో ఉన్న వైద్య సిబ్బంది ఈఎంటి నాగరాజు, పైలట్ రషీద్‌లు చాకచక్యంగా తోడుగా వచ్చిన శబరి అత్త సైదమ్మ సహకారం అందించడంతో గరిడేపల్లి శివారులోనే శబరి మగబిడ్డకు జన్మనిచ్చింది.

# నాకు రాజకీయ జన్మనిచ్చిన మహనీయుడు ఎన్టీఆర్

## సత్తుపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు -వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల





**సత్తుపల్లి, మే 28,ప్రభాతవార్త:**
నాకు రాజకీయ జన్మనిచ్చి ప్రజల మధ్య పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టేలా చేసిన మహనీయుడు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ,తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు అని రాష్ట్ర వ్యవసాయ, గిడ్డంగులశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు సత్తుపల్లిలోని డాక్టర్ మట్టా దయానంద్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ రాఘమయి దయానంద్ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర మంత్రి తుమ్మల హాజరై ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి కేక్ కట్ చేసి అభిమానులకు మిఠాయిలు పంచారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ తనకు 40 ఏళ్ల రాజకీయ చరిత్ర ఇచ్చిన మహనీయుడు కనిపించని దేవుడు ఎ ఎన్టీఆర్ పుణ్యమైతే, నన్ను ఆదరించి ఈ స్థాయికి తీసుకొచ్చింది సత్తుపల్లి ప్రజలే అని వీరిని జీవితాతం గుర్తుంచుకుంటానని తుమ్మల అన్నారు. నేను ఏ స్థాయిలో వున్నా ఎక్కడ ఉన్నా ఆదరించి ఈ స్థాయికి తీసుకొచ్చిన సత్తుపల్లి ప్రాంత ప్రజలను మర్చిపోనని మీఅందరి స్థాయికి తగినట్లే మిమ్మల్ని గౌరవిస్తానని తుమ్మల అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిన పేదల ఆశాజ్యోతిగా నిలిచారని అన్నారు. ఎన్టీఆర్ దేశ, విదేశాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు గడించిన మహనీయుడని తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. 1983 తెలుగుదేశం పార్టీ ప్రారంభంలో ఎన్టీఆర్ పిలుపుమేరకు రాజకీయ అరంగేట్రం చేసిన తుమ్మల అంచలంచెలుగా ఎదిగి నాటి ముఖ్యమంత్రులైన ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, కేసీఆర్లలో కాబినేట్లో తాజాగా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రభుత్వంలో కీలకమంత్రిగా కొనసాగుతున్నానంటే నాటి ఎన్టీఆర్ పెట్టిన రాజకీయ భిక్షయేనని గత స్మృతులను గుర్తు చేసుకుంటూ తుమ్మల బావోద్వేగానికి గురైయ్యారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు రాజకీయ చైతన్యాన్ని ఇచ్చి ప్రజల వద్దకు పాలనలో ప్రభుత్వ శాఖల అధికారులను గ్రామాలకు తీసుకొచ్చిన గొప్ప రాజకీయ పరిపాలన దక్షుడు స్వర్గీయ ఎన్టీ రామారావు అని ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్లు అన్నారు. పేదలకు ఎన్నో పథకాలతోపాటు పరిపాలనలో ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టిన ఎన్టీఆర్ ఆశయాల కోసం మనమందరం కృషి చేద్దామని ఎమ్మెల్యే రాఘమయి దయానంద్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, కాంగ్రెస్ నాయకుడు కొత్తూరు ప్రభాకర్రావు, బండి గురునాథరెడ్డి, పసుమర్తి చందర్రావు, చలగుండ్ల నర్సింహారావు, మానుకోట ప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు భాస్కర్రావు,తెలుగుదేశం నాయకులు బొంతు శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, దొడ్డా శ్రీనివాసరావు, తదితర పార్టీల నాయకులు ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.

# ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళ్లు అర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, మే 28, ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాప అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీ రామారావు 101వ జయంతి వేడుకలు హైదరాబాదులోని టాంక్ బండ్ వద్దగల ఎన్టీఆర్ ఘాట్కు వెళ్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తెలుగు చిత్ర రంగంలో వందలాది సినిమాల్లో విలక్షణ నటుడుగా విభిన్న పాత్రలలో నటించి విశ్వ విఖ్యాత నటసార్వభౌముడయ్యాడని, ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం అంటూ చివరి వరకు ప్రజా సేవలో తరించిన మహనీయుడిగా దేశ, విదేశాల్లో పేరు ప్రఖ్యాతలు గడించిన



మహనీయుడు ఎన్టీ రామారావు అని సండ్ర ఈ సందర్భంగా కొనియాడారు. అదే విధంగా సత్తుపల్లి బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకల సందర్భంగా ఎన్టీఆర్



చిత్ర పటానికి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ పూల మాలలు వేసి ఘనంగా నివానళ్లు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ అభిమానులకు మిఠాయిలు పంచారు.

# డిగ్రీ ప్రవేశాలకు నేడే ఆఖరు గడువు తేదీ

**సత్తుపల్లి, మే 28, ప్రభాతవార్త:**
సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కొరకు ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ మొదటి దశ దోస్త్ రిజిస్ట్రేషన్లకు మే 29వ తేదీ ఆఖరు గడువు తేదీ అని, వివిధ కోర్సులకు వెబ్ ఆప్షన్స్ మే 30వ తేదీ వరకు ఇవ్వవచ్చని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ కుమార్, దోస్త్ కో ఆర్డినేటర్ పి. శ్రీనివాస్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ప్రవేశ రుసుము రూ. 225 అని, జూన్ 6వ తేదీన మొదటి దశ సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. రెండవ దశ దోస్త్ రిజిస్ట్రేషన్ జూన్ 6వ తేదీ




నుండి ప్రారంభమై జూన్ 18న ముగుస్తుందని తెలిపారు. రెండవ దశ దోస్త్ రిజిస్ట్రేషన్ రుసుము రూ. 400, స్మార్ట్ ఫోన్ ఉంటే దానితో నేరుగా దోస్త్ వెబ్ సైట్లో సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. టి-పోలియో, మొబైల్ యాప్, మీ సేవా ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు నేరుగా వచ్చి జేవీఆర్ ప్రభుత్వ కళాశాలలో దోస్త్ రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్కు కావాల్సినవి 10, వ తరగతి, ఇంటర్ మెమో, ఆధార్ కారుఆధార్తో లింక్ చేసిన మొబైల్ నెంబర్, కుల ధృవీకరణ మరియు ఆధాయ సర్టిఫికెట్లు, 6వ తరగతి నుండి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్లు, ట్రాన్షఫర్ సర్టిపికెట్లు( టిసి), ఫాస్పోర్టు సైజ్ ఫోటోలు మరిన్ని వివరాలకు 9290081785, 9963329249, 9440476739 నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపల్ డా. విజయ్ కుమార్, శ్రీనివాస్లు తెలిపారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## కిషోర బాలికలు, మహిళలకు పరిశుభ్రతపై అవగాహన



**తల్లాడ, మే 28, ప్రభాతవార్త**
తల్లాడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివిధ గ్రామాలలో కిషోర బాలికలకు, మహిళలకు నెలసరి సమయంలో పాటించాల్సిన పరిశుభ్రతల గురించి వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని మల్లారం, అన్నారుగూడెం, పినపాక, ముద్దునూరు, కుర్నవల్లి, నారాయణపురం తదితర గ్రామాలల్లో జరిగిన ఈ అవగాహన కార్యక్రమాల్లో మాట్లాడుతూ అధిక రక్తస్రావం వలన మహిళలు, బాలికలలో రక్తహీనత వచ్చే అవకాశం ఉంటుంని, కాబట్టి మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా వైద్యులు, ఆరోగ్య పర్యవేక్షకకులు, ఎంఎల్హెచ్పిలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్లూరు, మే 28, ప్రభాతవార్త**
కల్లూరులో ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన అనుమోలు రమేష్ కుటుంబాన్ని మంగళవారం నాయకులు లక్కినేని రమేష్ పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న రమేష్ యోగక్షేమాలు తెలుసుకుని ఈ సందర్భంగా రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సోదరులు కాటేపల్లి కిరణ్కుమార్, రాచమళ్ళ నాగేశ్వరరావు, మోటమర్రి శ్రీనివాసరావు, రమేష్, అభిలాష్, సుధీర్, సత్యం, డీలక్స్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**కల్లూరు, మే 28, ప్రభాతవార్త**
కల్లూరులో దివంగత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ సెంటర్లో, అంబేద్కర్ సెంటర్ నందు టిడిపి సీనియర్ నాయకులు టిడిపి జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ రాధాకృష్ణమూర్తి, జాస్తి శ్రీనివాసరావు, కాకర్ల రంగారావు, భాగం ప్రభాకర్చౌదరి, పోటూరి శ్రీనివాసరావు, బొప్పన రామారావు, మద్దినేని శ్రీనివాసరావు, బానోతు చిట్టిబాబు, భూక్య శివకుమార్ నాయక్, ఆళ్ళ వెంకటేశ్వరరావు, మట్టా రామకృష్ణ, పెద్దబోయిన శ్రీనివాసరావు, షేక్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న స్వామికి ఆస్తులు ఘనం... అభివృద్ధి శూన్యం

-ఏళ్ళ చరిత్ర కల్గిన స్వయంభు శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం దుస్థితి-కౌలు వసూళ్ళలో అధికారుల నిర్లక్ష్యం

-ఆక్రమణలో దేవుని మాన్యం -ఏడాదికి పైగా పాలకవర్గంకు నోచుకోని పరిస్థితి

*నేలకొండపల్లి, మే 28 ప్రభాతవార్త:*

నేలకొండపలి ్లలోని స్వయంభు శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంకు ఆస్తులు ఘనంగా ఉన్నా, అభివృద్ధి మాత్రం శూన్యంగానే ఉంది. ఈ దేవాలయంకు దాదాపు 400 ఏళ్ళ చరిత్ర ఉంది. ఇంతటి ఘన చరిత్ర కల్గిన దేవాలయం పట్ల దేవాదాయశాఖ అధికారుల నిర్లక్ష్యం, ఏడాదికి పైగా పాలకవర్గాలు

లేకపోటం వెరసి దేవాలయం పై పర్యవేక్షణ



కొరవడింది. ఈ దేవాలయంకు దాదాపు 355.25 ఎకరాల భూములు దేవుని మాన్యంగా ఉన్నాయి. ఇందులో నేలకొండపల్లి గ్రామంలోని సింగారెడ్డిపాలెం, ముజ్జుగూడెం, చెరువుమాదారం, మంగాపురంతండా, ముదిగొండ మండలంలోని వెంకటాపురం , చిరుమర్రి, కమలాపురం గ్రామాలలో శ్రీస్వామి వారికి దేవుని మాన్యాలు ఉన్నాయి. కేవలం ఒక్క మంగాపురంతండాలోనే సుమారు 308 ఎకరాలు

ఉండగా అందులో దాదాపు 110 ఎకరాలు మాత్రమే సాగు చేస్తున్నారు. ఈ దేవుని మాన్యం భూములకు సంభందించి కౌలు తక్కువగానే ఉన్నప్పటికి అదికూడా అందటం లేదని ఆరోపణలు విన్పిస్తోన్నాయి. 110 ఎకరాలకు గాను కేవలం ఎకరానికి వెయ్యి రూపాయల



చొప్పున రూ.1లక్షా10వేలు మాత్రమే కౌలు వస్తుంది. మంగాపురంతండాలో శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంకు సంభందించిన 198 ఎకరాలు ఆక్రమణలో ఉన్నాయని దేవాదాయశాఖఅధికారులు చెబుతున్నారు. అలాగే, నేలకొండపల్లి గ్రామం లోని సింగారెడ్డిపాలెం రెవెన్యూ పరిధిలో, ముజ్జుగూడెం, చెరువుమాధారం, ముదిగొండ



మండలంలోని వెంకటాపురం, చిరుమర్రి, కమలాపురం గ్రామాలలోని దాదాపు 47 ఎకరాల దేవుని మాన్యంకు సంభందించి వేలంపాట ద్వారా రూ.8లక్షల 6వేలు కౌలు ఆదాయంగా వస్తుంది. కానీ కౌలు వసూళ్ళలో సంభందిత దేవాలయం అధికారుల నిర్లక్ష్యం కారణంగా దేవాలయంకు ఆదాయానికి బాగానే 'గండి' పడుతోందనే విమర్శలు విన్పిస్తోన్నాయి. ఈ దేవాలయంలో పని చేసే అర్చకులకు, సిబ్బందికి ప్రతి నెల జీతభత్యాలుగా చెల్లించాల్సి ఉంటుంది. వందల ఎకరాలు దేవుని మాన్యం ఆస్తులు ఉన్న శ్రీస్వామి వారి బ్రహోత్సవాలు, దసరా పండుగను ప్రతి ఏటా అధికారులు ఘనంగా నిర్వహించాలని అనుకున్నప్పటికి నిధులు, ఆదాయం లేని కారణంగా కేవలం మొక్కుబడిగానే కార్యక్రమాలను నిర్వహించాల్సి వస్తోంది. ఈ ఉత్సవాలకు దాదాపు రూ.లక్ష కు



పైగానే ఖర్చు అవుతుందని అంచనా. అయితే ఈ ఉత్సవాలకు ఒక్కోసారి అప్పులు చేసి తెచ్చిన డబ్బులతో కాని దాతల విరాళాలతో కాని ఉత్సవాలు జరపాల్సి వస్తోందనే వ్యాఖ్యానాలు విన్పిస్తోన్నాయి. ఈ దేవాలయంకు ఏడాదికి పైగా పాలకవర్గం నియామకం కాలేదు. దీంతో దేవాలయం అభివృద్ధి కుంటుబడి పోతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంకు నూతన పాలకవర్గంను నియమించాలని, వచ్చే దేవాలయం నూతన పాలకవర్గం ఆలయం అభివృద్ధి, దేవుని మాన్యం కౌలు వసూళ్ళ పై ప్రత్యేక శ్రద్ధ చేపట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానిక భక్తులు, ప్రజలు కోరుతున్నారు.

# పేద ప్రజల సంక్షేమం, అభివృద్దే ఎన్‌టిఆర్ ధ్యేయం

*నేలకొండపల్లి, మే 28 ప్రభాతవార్త:*

బడుగు, బలహీన వర్గాల పేద ప్రజల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా నిరంతరం కృషి చేసిన మహోన్నతవ్యక్తి స్వర్గీయ ఎన్టి రామారావు అని టిడిపి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ కొండబాల కరుణాకర్, నేలకొండపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు ఘనంగా కొనియాడారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన త్యాగశీలి ఎన్‌టిఆర్ అని వారు చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టి రామారావు 101వ జయంతి వేడుకలను మంగళవారం నేలకొండపల్లి లోని మండల టిడిపి నాయకుడు గోగినేని వెంకట సీతారామారావు ఇంటి ఆవరణ నందు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జండాను టిడిపి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ ఆవిష్కరించారు. అలాగే, స్వర్గీయ ఎన్టి రామారావు చిత్రపటంకు మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి



ప్రధాన కార్యదర్శి నలమాసు మల్లయ్య, టిడిపి జిల్లా, మండల నాయకులు సూరపనేని రామకృష్ణ, నూక హనుమంతరావు, బండారు రాంబాబు, పచ్చా సీతారామయ్య, తాడేపల్లి వెంకటేశ్వరరావు, నూతక్కి ప్రసాదు, పావులూరి వెంకటేశ్వరరావు, కోలేటి మస్తాన్, నాగేశ్వరరావు, వీసం శ్రీనివాసరావు, ఈగ జాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలు సాధించాలి: పోకల

*గరిడేపల్లి, మే 28 ప్రభాతవార్త*

ఎన్ని అవాంతరాలు ఎదురైనా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడి ప్రజల పక్షాన నిలిచి అమరులైన వారి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో స్వతంత్ర సమరయోధులు, సీనియర్ కమ్యునిస్టు నాయకులు స్వర్గీయ పోకల కడియాల వెంకయ్య వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఈప్రాంతంలో కమ్యునిస్టు ఉద్యమం కోసం పార్టీ విస్తరణ కోసం వెంకయ్య ఎనలేని కృ షి చేశారని తెలిపారు. తన చివరి శ్వాస వరకు కమ్యునిస్టు పార్టీలో కొనసాగతు పేదల పక్షాన నిలిచారని కొనియాడారు. తనకున్న ఆస్తిని కూడా కమ్యునిస్టు ఉద్యమం కోసం పేదలకోసం దారపోసిన ధన్యజీవన్నారు. స్వర్గీయ కడియాల వెంకయ్య గానుగబండ సర్పంచుగా పనిచేసి గ్రామాభివృద్ధికోసం



కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కట్టా నర్సింహరావు, ఈదా బిక్షం, మెండె సైదులు, ఈదా బుచ్చయ్య, గోధుమల ఈశ్వరాచారి, పోకల ఆంజనేయులు, సాంబయ్య, పంగ గోవిందు, తాళ్ల తిరపయ్య, నందిపాటి కాశయ్య, ఆకుల శ్రీను, ఈదా చిన్న భద్రయ్య, పార్టీ గ్రామ కమిటి సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## పనులను వేగవంతం చేయాలి



*మరిపెడ,మే28,ప్రభాతవార్త*

త్వరలో ప్రభుత్వ పాఠశాలలు పునప్రారంభం కానున్నందున పాఠశాలల్లో మరామత్తు పనులను పూర్తిచేయాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ సుధాకర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని నీలికుర్తి, రాంపురం, బాబోజిగూడెం, పరకాజుల తండాలో చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను స్థానిక ఎంపిడివో రేవతితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 12నుండి పాఠశాలలు ప్రారంభం కానున్నందున పనులపై నిర్లక్ష్యం వీడి వేగవంతంగా చేయాలని ఆర్‌అండ్‌బి సహాయ ఇంజనీర్ శివకుమార్‌ను ఆదేశించారు. ప్రభుత్వం 25శాతం నిధులు మంజూరు చేసినందున పనులను త్వరితగతిన నాణ్యతతో చేపటత్టాలన్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. తప్పనిసరిగా ప్రతి పాటశాలలో మూత్రశాలలు, విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు, బల్లాలు, బెంచీలు, ఫ్యాన్లు ఉండేవిధంగా చూడాలన్నారు. ఆయన వెంట పాఠశాల హెచ్.ఎం తదితరులు ఉన్నారు.

## విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

*మహబూబాబాద్,మే28,ప్రభాతవార్త*



ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధిక ధరలకు రైతులకు విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని వరంగల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శ్రీనివాస్, రాకేష్‌లు అన్నారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతి రెడ్డితో కలసి పురుగుమందుల దుకాణాలపై తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని శ్రీరాజరాజేశ్వరి ట్రేడర్స్‌తో పాటు మరికొన్ని దుకాణాల్లో తనిఖిలు నిర్వహించి ఇన్వాయిస్ బిల్లులు ఇస్తున్నారా అని పరిశీలించామన్నారు. రైతులు లైసెన్స్ ఉన్న దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా వ్యవహరిస్తే దుకాణదారు యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు.

## చలివేంద్రం పెట్టారు..

**- నీటిని పోయడం మరిచారు**

**- ప్రజల దాహార్తిని తీర్చని చలివేంద్రం**

*బయ్యారం,మే28,ప్రభాతవార్త*

రోహిణి కార్తెలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో పాటు ఉక్కపోత, వేడి గాలులతో గొంతు ఎండిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. రోడ్లపై నడుచుకుంటూ వెళ్లే పాదాచారులకు, వాహన దారుల దాహార్తి తీర్చేందుకు బయ్యారం గ్రామపంచాయతీ వారు గాంధీసెంటర్‌లోని గ్రామపంచాయతీ షటర్స్ ముందు చలివేంద్రంలో రెండు కుండలు ఏర్పాటు చేశారు. గత కొన్ని రోజుల నుండి ఆ చలివేంద్రంలో ఉన్న కుండల్లో త్రాగునీటిని మాత్రం నింపడం లేదు. దీంతో



దాహార్తి తీర్చుకోవడానికి వచ్చిన ప్రజలు నీళ్లు లేకపోవడంతో వెనుతిరిగి వెళ్తున్నారు. వేసవి కాలం మొత్తం మంచినీటిని ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉపఎన్నిక ప్రశాంతం





**కలెక్టర్ ప్రియాంక అల**

**కొత్తగూడెం కలెక్టరేట్, మే28 – ప్రభాతవార్త:**

వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలి (ఎమ్మెల్సీ) పట్టభద్రుల ఉపఎన్నిక ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల ప్రకటించారు. కొత్తగూడెం ఎస్ఆర్ డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన ఎన్నికల రిసెప్షన్ కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం రాత్రి సందర్శించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను పటిష్ట బందోబస్తుతో రిసెప్షన్ కేంద్రానికి తరలించామన్నారు. బ్యాలెట్ పెట్టెలను పీవో డైరీలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో 70.01 పోలింగ్ శాతం నమోదు అయిందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ ముగియడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల విధులు నిర్వహించిన జిల్లా అధికారులు, వివిధ రంగాలవారిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో కొత్తగూడెం మధు, భద్రాచలం దామోదర్‌రావు, తహసిల్దార్ పుల్లయ్య, ఇల్లెందు తహసిల్దార్ రవికుమార్, డీటీ అంజత్‌పాషా, ఎలక్షన్ సూపరింటెండెంట్ దారా ప్రసాద్, డీటీ(ఎలక్షన్స్) రంగాప్రసాద్ పాల్గొన్నారు.

# ఓట్ల లెక్క పక్కాగా ఉండాలి

**- చిన్న పొరపాటు కూడా జరగొద్దు**

**- కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి**

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**



**ఖమ్మం, మే 28, ప్రభాతవార్త:**

వచ్చే నెల నాలుగో తేదిన జరగనున్న పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అధికారులను ఆదేశించారు. సిసి కెమెరాల ద్వారా కౌంటింగ్ హాల్లో ప్రతిదీ రికార్డు అవుతుందని, సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఆర్వోలు, ఏఆర్వోలు, సిపిలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, కమీషనర్ ఆఫ్ పోలీస్ సునీల్‌దత్, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్‌సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కౌంటింగ్ సందర్భంగా చేపట్టాల్సిన జాగ్రత్తలపై సిఇవో దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ చిన్న పొరపాటు జరగకుండా ఓట్ల లెక్కింపు నిర్వహించాలని సూచించారు. సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా ఉండవద్దని పేర్కొన్నారు. ఆయా జిల్లాలో కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. నాలుగో తేదిన ఉదయం 8.00గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించాలని, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, ఈవిఎంల ఓట్లు ఒకేసారి లెక్కించాలని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ త్వర త్వరగా చేపట్టాలని జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు అధికారుల అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ఫలితాల ప్రకటన కోసం మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. రౌండ్ల వారీగా ఫలితాలను ఎప్పటికప్పుడు విడుదల చేయాలని, అన్ని నిర్ధారించుకున్న తర్వాతనే ఫలితాలను ప్రకటించాలని పేర్కొన్నారు. తప్పులు దొర్లితే ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. కౌంటింగ్ హాళ్ళ వద్ద మూడంచెల పోలీస్ భద్రత ఏర్పాటు చేయాలని ఇతరులు ఎవరూ రాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ఆయా కేంద్రాల వద్ద ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు కల్పించాలని తెలిపారు. కౌంటింగ్ పారదర్శకంగా జరిగేలా కౌంటింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కౌంటింగ్ హాల్ బయట ఫలితాలు తెలిసేలా ఎల్ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఐదేసి వివిప్యాట్స్ నుంచి ఓటర్ స్లిప్పులను తప్పనిసరి లెక్కించాలని ఆదేశించారు. ఆయా పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది సెల్‌ఫోన్లు కౌంటింగ్ కేంద్రాల్లోకి తీసుకెళ్లేందుకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. అదే విధంగా ఎలక్ట్రానిక్ వస్తువులకు సైతం అనుమతి లేదని పేర్కొన్నారు. పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించిన అనంతరం సిబ్బంది ఏజెంట్లను కౌంటింగ్ హాల్లోకి పంపించాలని సూచించారు. ఎలక్షన్ కమీషన్ ఆదేశాలను పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొన్నారు. అవసరమైన కంప్యూటర్లు, ఇంటర్నెట్, విద్యుత్తు సౌకర్యం ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌండ్ల వారీగా ఎప్పటికప్పుడు ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈవిఎంలను కౌంటింగ్ హాల్‌కు తీసుకెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఈవిఎంలు,ఎన్నికల ప్రక్రియలో కీలకమైన కౌంటింగ్ సజావుగా సాగేలా అధికారులు అందరూ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జెడ్పి సిఈవో వినోద్, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్అండ్‌బి ఎస్ఇ శ్యాంప్రసాద్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, డిఎం.సివిల్ సప్లయ్స్ శ్రీలత, ఖమ్మం,కల్లూరు, కొత్తగూడెం,అశ్వారావుపేట, ఆర్డీవోలు గణేష్, రాజేందర్‌గౌడ్, మధు అధికారులు పాల్గొన్నారు.

## అన్ని రకాల వడ్లకు బోనస్ ప్రకటించాలి

**-ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



రైతులు పండించిన అన్ని రకాల వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ చెల్లించాలని, సన్న ఒడ్లు, లావు ఒడ్లు అనే తేడా లేకుండా అందరికీ సమన్యాయం కల్పించాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎలమంచి వంశీకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మొలకపాడు గ్రామంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో మర్మం చంద్రయ్య అధ్యక్షతన సిపిఎం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ.. ఆరుకాలం కష్టపడి రైతుల పండించిన వడ్లకు సన్న గడ్డు, లావు ఒడ్లు అనే కొర్రీలు పెట్టవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని, రానున్న వర్షాకాలంలో ఏజెన్సీలోని సీజనల్ వ్యాధుల పట్ల వైద్య ఆరోగ్యశాఖ అప్రమ త్తంగా ఉండాలని, అందుకు ముందుగా ప్రణాళికలు సిద్ధం చేసి ఏజెన్సీలోని గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎలమంచి శీను బాబు, సోయం వీర్రాజు, మొత్కూరి పున్నారావు, మీడియం జయ సాంబశివరావు తదితర నాయకులు పాల్గొన్నారు.




## కొత్త క్రిమినల్ చట్టాలపై జిల్లా పోలీసులకు శిక్షణా తరగతులు

**- క్రమశిక్షణతో అధికారులు, సిబ్బంది శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి**

**- శిక్షణా తరగతులను ప్రారంభించిన ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, మే 28 – ప్రభాతవార్త:**

దేశంలో నేర, న్యాయ వ్యవస్థలో పూర్తిగా మార్పులు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకోనున్న చర్యలలో భాగంగా కొత్తగా రూపొందించబడిన మూడు చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం 2023. ఈ మూడు చట్టాలు ఈ ఏడాది జూలై 1 వ తేదీ నుంచి అమలులోకి రానున్నాయని, అందువల్ల జిల్లాలో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది కొత్త చట్టాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్‌లోని పోలీసు అధికారులు, సిబ్బంది కోసం కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులను ఎస్పీ ప్రారంభించి మాట్లాడారు. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం ఈ మూడు చట్టాలు భారత శిక్షాస్మృతి 1860, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 రీప్లేస్ చేయనున్నాయన్నారు. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలిన కాలం, వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగిందని అన్నారు. ఈ మూడు కొత్త చట్టాలు నేరస్తులకు శిక్ష పడే విధంగా చేయడం, బాధితులకు న్యాయం అందించడంపైన ఎక్కువ దృష్టి సారిస్తాయని అన్నారు. సత్వర న్యాయం అందించడం, న్యాయ వ్యవస్థ, న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా బాధితులకు న్యాయం అందించడంపై కేంద్రీకృతం చేయబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, ట్రైనీ ఏఎస్పీ విక్రాంత్ సింగ్, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, ఎస్‌బీ ఇన్స్‌స్పెక్టర్ నాగరాజు, వన్‌టౌన్ సీఐ కరుణాకర్, టూటౌన్ సీఐ రమేష్, త్రీటౌన్ సీఐ శివప్రసాద్, ఎస్సైలు, తరగతులకు హాజరైన సిబ్బంది పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను విక్రయించి అమాయక రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదు

**- జిల్లా వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లతో ఎస్పీ సమీక్ష**

**కొత్తగూడెం క్రైం, మే 28 – ప్రభాతవార్త:**



నకిలీ విత్తనాలను విక్రయించి అమాయక రైతులను మోసం చేయాలని చూస్తే సహించేది లేదని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఎస్పీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వ్యవసాయ అధికారులు, విత్తన డీలర్లతో ఆయన సమీక్షించారు. జిల్లాలో ప్రస్తుతం నకిలీ విత్తనాల ప్రాబల్యం గురించి వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన, ప్రభుత్వంచే గుర్తించబడిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని, విత్తన డీలర్లకు సూచించారు. జిల్లాలో ఎవరైనా నకిలీ విత్తనాలను నాసిరకం పురుగుల మందులు అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కష్టపడి కడుపు నింపే రైతులను మోసం చేస్తూ దళారులు కొంత మంది నకిలీ విత్తనాలు సరఫరా చేసి రైతులకు నష్టం వాటిల్లేలా చేస్తున్నారని అన్నారు. నకిలీ విత్తనాలు సరఫరా, నాసిరకం ఎరువుల కొనుగోలు, విక్రయాలపై ఇకపై మరింత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించినా, కొనుగోలు చేసినా వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు ధృవీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని, వ్యాపారస్తుల నుంచి తీసుకున్న బిల్లులు కూడా జాగ్రత్తగా ఉంచుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖాధికారులు, విత్తన డీలర్లు పాల్గొన్నారు.